తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | ఆదివారం 17 నవంబర్ 2024 | పేజీలు-13


# మూసీ మే లూటో.. ఢిల్లీ మే బాటో..



- రేవంత్ సర్కార్‌పై కేటీఆర్ ధ్వజం
- రేవంత్ రెడ్డి పదవి తుమ్మితే ఊడిపోయే ముక్కు లాంటింది
- ఢిల్లీ వాళ్లకు కోపం వస్తే పదవి ఎప్పుడు ఊడుతుందో తెలియదు.
- కేసీఆర్ అంటే ఒక వ్యక్తి కాదు.. బీఆర్ఎస్ అంటే ఒక సామాన్య శక్తి కాదు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్

మూసీ మే లూటో ఢిల్లీ మే బాటో అనే విధంగా ఉన్నది కాంగ్రెస్ నేతల తీరు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. రేవంత్ రెడ్డి సీఎం కుర్చీ ఉండాలంటే ఢిల్లీకి మూటలు పంపాలి.. అందుకే మూసీలో డబ్బులు లూటీ చేసి, బ్యాగులు ఢిల్లీకి పంపుతున్నాడని కేటీఆర్ విమర్శించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని పలువురు కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. రేవంత్ రెడ్డి పదవి - మిగతా2లో

# బీఆర్ఎస్‌కు నూకలు చెల్లాయి

- మహేష్ కుమార్ గౌడ్ ధ్వజం
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మూసీ నిద్ర ప్రజల అటెన్షన్ డైవర్ట్ చేయడానికే
- బీజేపీ నేతల మూసీ నిద్ర వల్ల ఒరిగేది ఏమీ ఉండదు
- మూసీ ప్రక్షాళన చేసి తీరుతామని స్పష్టం
- కాంగ్రెస్ ఏడాది పాలనపై విజయోత్సవాలు జరుపుతున్నాం



హైదరాబాద్

బీఆర్ఎస్‌కు నూకలు చెల్లాయని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అందుకే ఆపార్టీ నేతలు ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పదేళ్ల అభివృద్ధి, తాము ఏడాదిలో చేసిన అభివృద్ధిపై తాము చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. ఇవాళ(శనివారం) గాంధీభవన్‌లో మహేష్ కుమార్ గౌడ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మూసీ నిద్ర ప్రజల అటెన్షన్ డైవర్ట్ చేయడానికేనని విమర్శించారు. బీజేపీ నేతల మూసీ నిద్ర వల్ల ఒరిగేది ఏమీ ఉండదని అన్నారు. మూసీ ప్రక్షాళన చేసి తీరుతామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఏడాది పాలనపై విజయోత్సవాలు జరుపుతున్నామని చెప్పారు. మహిళలకు, అన్నివర్గాల ప్రజలకు ఏం చేశామో వరంగల్ విజయోత్సవ సభలో వెల్లడిస్తామని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. మాజీ మంత్రి కేటీఆర్‌పై - మిగతా2లో



# లగచర్ల దాడి ఘటనలో కొనసాగుతున్న అరెస్ట్‌ల పర్వం

వికారాబాద్

లగచర్ల దాడి ఘటనలో అరెస్ట్‌ల పర్వం కొనసాగుతోంది. ఇప్పటికే ఈ కేసులో అనేక మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు తాజాగా మరికొందరిని కూడా అరెస్ట్ చేశారు. ఆరుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు.. వారిని కొడంగల్ పోలీస్‌స్టేష్ నుంచి పరిగి పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చారు. వీరందరినీ సాయంత్రం వరకు రిమాండ్ చేసే అవకాశం ఉంది. అలాగే ఈ కేసులో మరికొందరి కోసం కూడా పోలీసులు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. కాగా.. వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం పరిధిలోని దుద్యాల మండలం, లగచర్ల గ్రామంలో ఫార్మా ఇండస్ట్రియల్ కారిడార్ (క్లస్టర్) ఏర్పాటుకు భూసేకరణలో భాగంగా ఈనెల 11న ప్రజాభిప్రాయం తెలుసుకునేందుకు వచ్చిన జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, అదనపు కలెక్టర్ - మిగతా2లో

# ఏ బుల్డోజర్‌తో ఏ ఇల్లు కూలగొడతారో అనే భయం ఉంది

- మూసీ బాధితుల పక్షాన పోరాటం చేసే బాధ్యతను బీజేపీ తీసుకుంటోందన్న కిషన్ రెడ్డి
- హైడ్రా కారణంగా ప్రజలు తీవ్ర ఆందోళనగా ఉన్నారన్న కేంద్రమంత్రి
- భరోసా కల్పించేందుకే తాము మూసీ నిద్ర చేపడున్నామని వెల్లడి



హైడ్రా పేరుతో ఎప్పుడు ఏ బుల్డోజర్‌తో... ఏ ఇల్లును కూలగొడతారో అనే భయంతో మూసీ పరీవాహక ప్రజలు తీవ్ర ఆందోళనతో ఉన్నారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఈరోజు సాయంత్రం ఆయన మీడియాతో మాట్లాడుతూ... మూసీ బాధితుల పక్షాన పోరాటం చేసే బాధ్యతను బీజేపీ - మిగతా2లో

# ఆ కంపెనీల అనుమతులను రద్దు చేస్తాం

- తుమ్మల నాగేశ్వరరావు హెచ్చరిక
- పామాయిల్ కంపెనీల పురోగతిపై మంత్రి సమీక్ష
- పురోగతిని చూపించకుంటే అనుమతి రద్దు చేసి ఆయిల్ ఫెడ్‌కు అప్పగిస్తామని వెల్లడి
- ప్రతి కంపెనీ కూడా నర్సరీని కలిగి ఉండాలని ఆదేశాలు

2

# మూసీ మే లూటో.. ఢిల్లీ మే బాటో..

-మొదటిపేజీ తరువాయి

తుమ్మితే ఊడిపోయే ముక్కు లాంటింది. ఢిల్లీ వాళ్లకు కోపం వస్తే పదవి ఎప్పుడు ఊడుతుందో తెలియదు. రాహుల్ గాంధీకి డబ్బులు కావాలి. ప్రియాంక గాంధీ కూడా ఉన్నారు. వాళ్లకు డబ్బులు పంచాల్సిందే. అందుకే మూటలు పంపే పనిలో ఉన్నారని కేటీఆర్ విమర్శించారు.

తెలంగాణలో పదేళ్లలో భారీగా భూముల ధరలు పెరిగాయి. అప్పుడు మేము పారదర్శకంగా భూముల వేలం వేస్తే ఒక ఎకరాకు వందకోట్లు పోయింది. అప్పుడు కూడా అందులో స్కాం ఉందని రేవంత్ రెడ్డి ఆరోపణలు చేశాడు. ఓఆర్ఆర్ లీజును ఒక సంస్థకు రూ. 7 వేల కోట్లకు ఇస్తే లక్ష కోట్లు వచ్చేదాన్ని రూ. 7 వేల కోట్లే ఇచ్చారన్నాడు. మరీ ఇప్పుడు మున్సిపల్ మినిస్టర్ నువ్వే కదా? ఆ టెండర్ రద్దు చేసి రూ. లక్ష కోట్లు తీసుకురా. నేను కోకాపేట భూముల్లో అవినీతి చేశానని అన్నావ్. విచారణ జరుపు. తప్పు చేస్తే శిక్ష వేయ్ అని రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్ విసిరారు.

కేసీఆర్ అంటే ఒక వ్యక్తి కాదు.. బీఆర్ఎస్ అంటే ఒక సామాన్య శక్తి కాదు

కేసీఆర్ అంటే ఒక వ్యక్తి కాదు.. బీఆర్ఎస్ అంటే ఒక సామాన్య శక్తి కాదు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఇవాళ బీఆర్ఎస్ పార్టీకి పల్లెల్లో, పట్టణాల్లో లక్షలాది మంది కార్యకర్తలు ఉన్నారని కేటీఆర్ తెలిపారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని పలువురు కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు.

మీ అందరికీ రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు తెలుసు. ఏ జరుగుతోందో మీకు తెలుసు. మీకు ఒక్క విషయం ప్రత్యేకంగా గుర్తు చేస్తున్నాను. రాష్ట్ర ఏర్పడిన సమయంలో హైదరాబాద్‌లో ముఖ్యంగా రాజేంద్ర నగర్‌తో పాటు పలు నియోజకవర్గాల్లో అనుమానాలు ఉండేది. హైదరాబాద్‌కు పెట్టుబడులు రావు.. ఉన్న పెట్టుబడులు తరలిపోతాయి.. అభివృద్ధి కుంటుపడతది.. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింటది. హిందూ - ముస్లింల మధ్య గొడవలు జరుగుతాయని ప్రచారాలు జరుగుతుండేవి. కానీ కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి మన కులంగా, సంక్షేమమే మన మతంగా అందర్నీ కలుపుకొని పోయి సమపాలల్లో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించారు. ఆ విధంగా పదేండ్లు నాటి సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని పరిపాలించారు. దీంతో అన్ని రంగాల్లో తెలంగాణ దేశానికి రోల్‌మోడల్‌గా నిలిచిందని కేటీఆర్ గుర్తు చేశారు.

ఎమ్మెల్యేలు పార్టీని వదిలిపెట్టిపోయినా.. పదవుల కోసం పోయినా మేం మాత్రం మీతో ఉంటామని పార్టీని వదిలిపెట్టకుండా ఉన్న గులాబీ సైనికులకు శిరసు వంచి నమస్కరిస్తున్నాను. కష్టాలు అందరికి వస్తాయి. గెలుపోటములు కొత్తకాదు. 2001లో కేసీఆర్ పార్టీ పెట్టినప్పుడు ఆయన వెంట పిడికెడు మంది ఉండే. ఇవాళ లక్షలాది కార్యకర్తలు ఉన్నారు. పల్లె పట్టణాల్లో బీఆర్ఎస్ పార్టీ విస్తరించింది. కేసీఆర్ అంటే ఒక వ్యక్తి కాదు.. బీఆర్ఎస్ అంటే ఒక సామాన్య శక్తి కాదు. కొందరు పిచ్చి కలలు కంటున్నారు. కేసీఆర్, బీఆర్ఎస్‌ను ఫినిష్ చేస్తా అని రేవంత్ రెడ్డి అంటున్నారు. నీలాగా ఈ 24 ఏండ్లలో చాలా మంది ప్రగ్భలాలు పలికారు.. పిచ్చి ప్రేలాపనలు చేశారు. కేసీఆర్‌ను ఫినిష్ చేస్తా అన్నవారే ఫినిష్ అయ్యారు. చరిత్రలోకి తొంగి చూడాలని రేవంత్‌ను కోరారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కేసీఆర్ నడుం బిగించకపోతే ఇవాళ సీఎంగా రేవంత్ ఉంటుండేనా అని ఆలోచించాలి. అధికారం, పదవులు తాత్కాలికం. కానీ ప్రజల గుండెల్లో స్థానం శాశ్వతంగా ఉంటుంది. అది కేసీఆర్‌కు మాత్రమే సొంతమనే మాట విజ్ఞప్తి చేస్తున్నాను అని కేటీఆర్ పేర్కొన్నారు.

# శంషాబాద్ ఎయిర్‌పోర్టులో విమానం ఎమర్జెన్సీ ల్యాండ్..




హైదరాబాద్, నవంబర్ 16: విమానాలకు బాంబు బెదిరింపు కాల్స్ ఆగడం లేదు. తాజాగా బాంబు బెదిరింపులతో శంషాబాద్ ఎయిర్‌పోర్టులో విమానం అత్యవసరంగా ల్యాండింగ్ అయ్యింది. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి బ్యాంకాక్‌కు విమానం బయలుదేరింది. అయితే విమానం బయలుదేరిన కాసేపటికే ఓ కాల్ కాలవడంతో ఎమర్జెన్సీగా విమానాన్ని ల్యాండ్ చేశారు. విమానంలో బాంబు ఉందంటూ ఓ అజ్ఞాత వ్యక్తి ఫోన్ చేసి చెప్పడంతో వెంటనే విమానాన్ని తిరిగి శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఎమర్జెన్సీ ల్యాండింగ్ అయ్యింది. విమానంలో ప్రయాణికులను దింపి భద్రతా సిబ్బంది తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో ఎటువంటి బాంబు లేదని నిర్ధారించారు. ఇది ఫేక్ కాల్‌గా అధికారులు తేల్చారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఓ విమానంలో బాంబు పెట్టారంటూ కాల్ రావడంతో అధికారులంతా తీవ్ర ఆందోళనకు గురయ్యారు. హైదరాబాద్ నుంచి బ్యాంకాక్‌కు వెళ్తున్న విమానంలో బాంబు ఉందంటూ సిబ్బందికి సమాచారం రావడంతో వెంటనే అప్రమత్తమైన అధికారులు విమానాన్ని ఎయిర్‌పోర్టులో అత్యవసరంగా ల్యాండ్ చేశారు. సీఐఎస్ఎఫ్ అధికారులతో పాటు మిగిలిన అధికారులు పూర్తిస్థాయిలో విమానాన్ని తనిఖీలు చేశారు. అత్యవసరంగా ల్యాండింగ్ చేసిన తర్వాత దాదాపు గంటకు పైగా అధికారులు విమానాన్ని పూర్తిస్థాయిలో సోదాలు చేశారు. అయితే విమానంలో ఎలాంటి బాంబు లేదని.. ఆ కాల్ ఫేక్ కాల్ అని అధికారులు గుర్తించారు. మరోవైపు ఓ ప్రయాణికుడు కూడా విమానంలో బాంబు పెట్టారని చెప్పడంతో అతడిని కూడా ఎయిర్‌పోర్టు అధికారులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. అయితే గత రెండు వారులుగా శంషాబాద్ విమానాశ్రయానికి ఐదోసారి బాంబు బెదిరింపు కాల్ వచ్చింది. అలాగే దేశవ్యాప్తంగా కూడా వరుసగా ఎయిర్‌పోర్టులకు బాంబు బెదిరింపు కాల్స్ వస్తున్నాయి. అందులో భాగంగానే శంషాబాద్ విమానాశ్రయానికి దాదాపు ఐదు సార్లు బాంబు బెదిరింపు కాల్స్ రావడంతో సీఐఎస్ఎఫ్ అధికారులు ఆందోళన చెందుతున్న పరిస్థితి. ఈరోజు కూడా బాంబు బెదిరింపు కాల్ రావడంతో.. ప్రయాణికులు ఎవరూ కూడా ఆందోళన చెందవద్దని చెబుతూ వారిని విమానంలో నుంచి దింపేసిన తర్వాత పూర్తిస్థాయిలో తనిఖీలు చేశారు. అయితే బాంబు లేకపోవడంతో పాటు ఫేక్ కాల్ అని అధికారులు గుర్తించారు. అలాగే కాల్ చేసిన వ్యక్తితో పాటు సదరు ప్రయాణికుడిని కూడా అధికారులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

# లగచర్ల దాడి ఘటనలో కొనసాగుతున్న అరెస్టుల పర్వం

-మొదటిపేజీ తరువాయి

లింగ్యానాయక్, తాండూరు సబ్-కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, తహసీల్దార్ విజయకుమార్, వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డిపై రైతులు, గ్రామస్థులు రాళ్లు, కర్రలతో దాడులు చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటనకు సీరియస్ తీసుకున్న పోలీసులు.. దాడికి పాల్పడిన వారిని అరెస్ట్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఫోటోలు, వీడియోల ఆధారంగా నిందితులను గుర్తించిన పోలీసులు.. లగచర్ల దాడిలో పోలీసులు మొత్తం 47 మంది నిందితులను గుర్తించగా.. మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి, మరో 21 మందిని రిమాండ్ చేశారు. దాడిలో కీలకంగా వ్యవహరించిన సురేశ్‌రాజ్, దేవదాస్, గోపాల్‌నాయక్, విజయ్, విఠల్ పరారీలో ఉన్నారు. వీరిని అరెస్టు చేసేందుకు నాలుగు ప్రత్యేక బృందాలు పనిచేస్తున్నాయి. అరెస్టుల నేపథ్యంలో ఆ మూడు గ్రామాల్లో నిశబ్ధ వాతావరణం చోటు చేసుకుంది. ఈ దాడిలో సురేష్ ప్రధాన సూత్రధారిగా పోలీసులు గుర్తించారు. ప్రస్తుతం పరారీలో ఉన్న అతడి కోసం పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నారు. సురేశ్ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడిగా కొనసాగుతున్నాడని, దాడికి ముందు.. ఆ తర్వాత కూడా అతడి ఫోన్ నుంచి కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డితో 42 సార్లు మాట్లాడినట్లు కాల్‌డేటా రికార్డ్ (సీడీఆర్) ద్వారా గుర్తించారు. సురేశ్ తనకు ఫోన్ చేసిన విషయం వాస్తవమేనని, భూసేకరణకు వచ్చిన అధికారులతో శాంతంగా మాట్లాడాలని సూచించినట్లు నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ కేసుకు సంబంధించి పట్నం నరేందర్ రెడ్డిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే.

# ఏ బుల్డోజర్‌తో ఏ ఇల్లు కూలగొడతారో అనే భయం ఉంది: కిషన్ రెడ్డి

-మొదటిపేజీ తరువాయి

తీసుకుంటోందన్నారు. బాధితులు నివాసం ఉంటున్న వివిధ ప్రాంతాల్లో ఈ రోజు బీజేపీ నేతలు బస చేస్తున్నట్లు చెప్పారు. తాను అంబర్‌పేటలోని తులసీనగర్‌లో నిద్రిస్తున్నానన్నారు. ప్రజలకు బీజేపీ తరపున భరోసా కల్పించేందుకు తాము బస్తీల్లో రాత్రి బస చేస్తున్నామని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ మూసీ సుందరీకరణ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తోందని ఆరోపించారు.

**తులసీ నగర్ చేరుకున్న కిషన్ రెడ్డి**

బీజేపీ మూసీ నిద్రలో భాగంగా కిషన్ రెడ్డి తులసి నగర్‌లో బస చేస్తున్నారు. ఈ క్రమంలో సాయంత్రం ఆయన ఇక్కడకు చేరుకున్నారు. స్థానిక ప్రజలను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. మూసీ బాధితులకు న్యాయం జరగాలని తమ పార్టీ నాలుగు నెలలుగా పోరాటం చేస్తోందని స్థానికులకు తెలిపారు. బాధితులతో ఇప్పటికే ధర్నా కూడా నిర్వహించామని గుర్తు చేశారు.

# ఆ కంపెనీల అనుమతులను రద్దు చేస్తాం

పురోగతి చూపించని పామాయిల్ కంపెనీలపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అసహనం వ్యక్తం చేశారు. తీరు మార్చుకోని కంపెనీల అనుమతులను రద్దు చేస్తామని హెచ్చరించారు. పామాయిల్ కంపెనీల పురోగతిపై మంత్రి ఈరోజు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఆయిల్ పామ్ సాగును లాభసాటిగా చేయడమే తమ ప్రభుత్వం లక్ష్యమన్నారు. పామాయిల్ సాగు విస్తీర్ణంలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్‌గా ఉంచాలన్నారు. పురోగతి చూపించని ఆయిల్ కంపెనీలకు అనుమతులు రద్దు చేసి... తెలంగాణ ఆయిల్ ఫెడ్‌కు అప్పగిస్తామన్నారు. వచ్చే ఏడాది చివరి నాటికి ప్రతి కంపెనీ కూడా వారికి కేటాయించిన జోన్లలో ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయాలన్నారు. ఇప్పటికే 64,040 హెక్టార్లలో ఆయిల్ పామ్ ప్లాంటేషన్ చేసినట్లు చెప్పారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో లక్ష ఎకరాల్లో సాగు చేయాలని లక్ష్యంగా పెట్టుకోగా, ఇప్పటి వరకు 25 వేలకు పైగా ఎకరాల్లో ప్లాంటేషన్ పూర్తయిందన్నారు. ప్రతి కంపెనీ కూడా నర్సరీని కలిగి ఉండాలని, అత్యధికంగా నూనె శాతాన్ని ఇచ్చే వంగడాలను, గ్యానో డెర్మా లాంటి తెగుళ్లను తట్టుకునే వంగడాలను, తక్కువ ఎత్తు పెరిగే పొట్టి రకాలకు సంబంధించిన నాణ్యమైన మొలకలను తెప్పించుకొని నర్సరీలలో పెంచి రైతులకు సరఫరా చేయాలని సూచించారు. ప్రస్తుతం టన్ను పామాయిల్ గెల ధర రూ.6 వేలకు పైగా ఉందని, త్వరలో రూ.20 వేలకు చేరుకునే అవకాశముందన్నారు.

# బీఆర్ఎస్‌కు నూకలు చెల్లాయి

మొదటిపేజీ తరువాయి

తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెలు తీవ్ర విమర్శలు గుప్పించారు. లగచర్లపై బీఆర్ఎస్ చేసిన దుర్మార్గపు చర్యలు బయటపడ్డాయని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కేటీఆర్ ఎక్కడున్నారని ప్రశ్నించారు. కేటీఆర్ తండ్రి చాటు పిలగాడని విమర్శించారు. ఇవాళ(శనివారం) సీఎల్పీ మీడియా సెంటర్‌లో మందుల సామెలు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తండ్రిని అడ్డుపెట్టుకుని కేటీఆర్ అరాచకం చేశారని ఆరోపించారు. తెలంగాణ రాకముందు మీ ఆస్తులు ఎన్ని అని ప్రశ్నించారు. రాబందుల రాజ్యం కేసీఆర్ కుటుంబానిదేనని విమర్శలు చేశారు. కేసీఆర్ కుటుంబంలో ఉన్న ఆరుగురు రాబందులేనని ఆక్షేపించారు. కలెక్టర్లను మాజీ సీఎం కేసీఆర్ బానిసలుగా చేశారని ధ్వజమెత్తారు. ఐఏఎస్‌లతో కాళ్లు మొక్కించుకోవడం, దాడి చేయడం బీఆర్ఎస్ నాయకుల పని అని మందుల సామెలు ఆరోపించారు.

**ప్రభుత్వానికి కొండంత ప్రజాబలం**

"కాళ్లు మొక్కిన వారిని కేసీఆర్ ఎమ్మెల్సీలను చేశారు. నీ జేజమ్మ వచ్చినా మమ్మల్ని ఏం చేయలేరు. ప్రభుత్వానికి కొండంత ప్రజాబలం ఉంది. మమ్మల్ని గోరంత కూడా ఏం చేయలేరు. రేవంత్ ఎక్కడ దోచుకున్నాడో చెప్పండి. తెలంగాణ పేరు మీద బీఆర్ఎస్ నాయకులు లీడర్లు అయ్యారు. రేవంత్ రెడ్డిని ఎవరు దించుతారో రండి. హరీష్‌రావు మేడిగడ్డ దగ్గర చాప వేసుకొని పడుకున్నాడు. బీఆర్ఎస్ తెర చినిగిపోయింది.

# రైతులు తమ పశువుల వివరాలను నమోదు చేసుకోవాలి

**-పశు వైద్యాధికారి డాక్టర్ కల్పన**



నాగర్ కర్నూల్ (టౌన్),నవంబర్ 16 (ప్రజా జ్యోతి ) రైతులు తమ పశువుల వివరాలను నమోదు చేసుకోవాలని పశు వైద్యాధికారి డాక్టర్ కల్పన అన్నారు.శనివారం నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని ఉయ్యాలవాడలో పశు గణన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో భారత్ పరిశుధాత్ అనే ఆప్ లో రైతుల వివరాలతో పాటు పశువులు,గొర్రెలు,కుక్కలు,కోళ్లు,మేకల వివరాలను నమోదు చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సంతోష్, అరుణ్, సనా సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి ట్యాంక్ నిర్మాణంకు భూమి పూజ



మోమిన్ పేట్ నవంబర్ 17 (ప్రజా జ్యోతి) మేకునం పల్లి గ్రామంలో ప్రజలందరికీ మంచినీళ్లు అందించాలని దృఢ సంకల్పంతో మంచినీటి ట్యాంకు నిర్మాణం కు భూమి పూజ చేయడం జరిగిందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ యాదవ్ పేర్కొన్నారు శనివారం మోమిన్ పేట్ మండల పరిధిలోని మేక వనం పల్లి గ్రామంలో మంచినీటి ట్యాంకు నిర్మాణముకు భూమి పూజ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పురాతనములో కట్టిన వాటర్ ట్యాంక్ సీతులావస్థలో ఉండడంతో పాత ట్యాంక్ ను చూసి వేసి నూతనంగా కొత్తగా వాటర్ ట్యాంక్ నిర్మాణం కు పూజలు చేయడం జరిగిందని ఆయన అన్నారు గ్రామంలో మంచినీటి ఉండటంతో ప్రజలందరికీ అనుకూలంగా మంచినీటి సప్లై జరుగుతుందని మహిళలు ఏ ఇబ్బందులు లేకుండా ఇంటి దగ్గరకు నీళ్లు వస్తాయని నమ్మకముతో చురుకుగా పని చేసుకుంటారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ సుగుణ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.సి వర్గీకరణ వద్దే వద్దు

**-వికారాబాద్ జిల్లా మాలమహానాడు అధ్యక్షుడు**

**బి.వెంకటేష్**

చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) నవంబర్ 16 : వికారాబాద్ జిల్లా మాల మహానాడు అధ్యక్షులు బి.వెంకటేష్ ఆధ్వర్యంలో హైదరాబాద్ ట్యాంక్ బండ బి.ఆర్.కే భవన్ లో వన్ మెన్ ఎస్సీ కమిషన్ తెలంగాణ రాష్ట్ర సూపరిండెంట్ సయ్యద్ ఉస్మాన్ అలీకి ఎస్సీ వర్గీకరణ జరగవద్దంటూ వర్గీకరణకు వ్యతిరేకంగా వినతి పత్రం మాలల సంఘాల ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది. అదేవిధంగా మెజారిటీ ఎస్సీ ఎస్టీ జిల్లాలలో ఎస్సీ వర్గీకరణను పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాల మహానాడు ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు కడుమూరు రాజు, పరిగి డివిజన్ సలహాదారులు రాజు కుమార్, పోచయ్య, అంజయ్య, ప్రశాంత్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# బాల్య వివాహాలు భవిష్యత్తుకు అవరోధం

**- స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్షియల్ లిటరసీ సుమ**



వనపర్తి, నవంబరు 16 (ప్రజా జ్యోతి): బాల్య వివాహాలు భవిష్యత్తుకు అవరోధమని, బాల్యవివాహాలు లేని జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్షియల్ లిటరసీ అధికారి సుమ అన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖలోని జిల్లా మహిళా సాధికారిక కేంద్రం ఆద్వర్యంలో 'మిషన్ శక్తి' ప్రోగ్రాంలో భాగంగా శనివారం వనపర్తిలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో బాల్య వివాహాల్ల కలిగే అనర్థాలను విద్యార్థులకు వివరించారు. బాల్య వివాహం వల్ల గర్భంధాలిస్తే తల్లి, బిడ్డకు ఆరోగ్య సమస్యలు వస్తాయన్నారు. చదువుకొని ఎంతో ఉన్నతికి చేరాల్సిన వారి భవిష్యత్తు ఆగిపోతుందన్నారు. బాల్య వివాహం నిర్వహిస్తే సమాచారం ఇవ్వాలన్నారు. జిల్లాను బాల్యవివాహాలు లేని జిల్లాగా మార్చాలని, దానికి అందరూ కూడా కృషి చేయాలని పేర్కొన్నారు. బాలికలు బాగా చదువుకుంటే ఉన్నతమైన స్థానాల్లో స్థిరపడవచ్చని బాల్యవివాహాలు చేసుకోవడం వల్ల వారి బంగారు భవిష్యత్తు పాడవుతుందని అవగాహన కల్పించారు. సైబర్ నేరాలు ఎక్కడైనా జరిగితే ఎవరన్న ఇబ్బంది కలిగించినట్లయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1098, 181, 14567, 1930 విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలుగులో కరదీపిక రూపొందించడం అభినందనీయం

**-జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**



తెలుగులో ప్రజారోగ్య కరదీపిక రూపొందించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ అన్నారు.శనివారం కలెక్టర్ ఛాంబర్ లో ప్రజారోగ్యం, కుటుంబ సంక్షేమం అనే కరదీపికను జిల్లా కలెక్టర్ చే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజారోగ్యం కుటుంబ సంక్షేమం కార్యక్రమాలపై తెలుగులో కరదీపికను రూపొందించడం అభినందనీయమని, ప్రాథమిక ఆరోగ్య స్థాయిలో పనిచేస్తున్న వైద్య మరియు ఆరోగ్య సిబ్బందికి ముఖ్యంగా వైద్యాధికారులకు పర్యవేక్షణ సిబ్బందికి, ఏ ఎన్ ఎమ్ లకు, ఆశా కార్యకర్తలకు, కరదీపిక లోని ప్రతి అంశం ఉపయోగపడుతుందని రోజువారి విధులు నిర్వహణలో అత్యుత్తమ సేవనందించుటకు వారి సందేహాలను వెంటనే నివృత్తి పరుచుటకు ఎంతో గాను ఉపయోగపడుతుందని అన్నారు. దీనిలోని అంశాలు క్షేత్రస్థాయిలో వెళ్ళే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి స్వరాజ్యలక్ష్మి, డిపిఓ రేనమ్మ, ఏవో చారి, శ్రీను, జగన్, పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వినియోగ దారుల హక్కుల పరిరక్షణ కమిటీ ఎన్నిక




నాగర్ కర్నూల్ నవంబర్ 16 ప్రజా జ్యోతి ప్రతినిధి) నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో శని వారం వినియోగదాల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రె సిడెంటు, జహిదా బేగం, ప్రెసిడెంటు, రవికుమార్ కమిటీ ఆదేశాల మేరకు స్థానికసమితిఆధ్వర్యంలో జిల్లాలో కమిటీ లు వేయడం జరిగినది దానిలో భాగంగానే నాగర్ కర్నూల్ జిల్లా జనరల్ సెక్రటరీ గా బలుస.స్వామి, ని,అచ్చంపేట నియోజ క వర్గ అధ్యక్షులు కానోజు.సహజానందా చారి లను నియమించి నట్లు జిల్లా అధ్యక్షులు కరె.హరీష్ తెలిపారు. ఈ సందర్భంగా వారికి నియామక పత్రాలు, గుర్తింపు కార్డు లు అంద చేసినట్లు ఆయన తెలిపారు.సమితి ముఖ్య ఉద్దేశం గురించి మాట్లాడుతూ నేడు సమాజంలో జరుగుతున్న అవినీతి, అన్యాయాలను ఈ సమితి ద్వారా వినియోగ దారుల కు ప్రశ్నించే హక్కు ఉందని తెలిపారు.అవినీతి తాండవం చేస్తున్న ఈ రోజుల్లో వినియోగదాల హక్కుల పరిరక్షణ సమితి వినియోగదారులకు జరిగే నష్టపరిహారం కూడా పొందే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. దైనందిన జీవితంలో ప్రతినిత్యం మనం కొంటున్న వస్తువుల ద్వారా జరిగే నష్టాన్ని వారంటీ గ్యారంటీ బిల్లులు ఉన్నచో ఈ సమితి ద్వారా వారి వారి కంపెనీల నుండి నష్టపరిహారాన్ని పొందే వీలు ఉంటుందని తెలిపారు. వినియోగదారుల సేవలు కింద వచ్చే ప్రతి వినియోగం కింద వాడుకుంటున్నప్పుడు దానిపై వచ్చే నష్టాన్ని సమితి ద్వారా పొందే అవకాశం ఉంటుంది. సమస్య వచ్చిన వినియోగదాల హక్కుల పరిరక్షణ సమితిని సంప్రదించవచ్చు. నాగర్ కర్నూలు జిల్లాలో ప్రతి నియోజకవర్గ ,మరియు మండలాల వారిగా కమిటీలు ప్రారంభిస్తున్నాం సేవా చేయాలని ఉన్నవారు అవినీతిపై పోరాడాలని పోరాటం చేయాలన్న వారు ముందుకు వచ్చి సి ఆర్ పి ఎఫ్ ఐ లో సభ్యత్వం నమోదు చేసుకోవచ్చు. రాష్ట్ర,నాగర్ కర్నూల్ కమిటీ సెల్ నంబర్లను సంప్రదించవచ్చు.జిల్లా+:9951798475,6303569590,630372022,9985888060,9493603413,9063415526.

# మసీదు స్థలం ఆరోపణలు ఖండిస్తున్నాం

పాపన్నపేట,నవంబర్ 16(ప్రజాజ్యోతి): మండల పరిధిలోని మిన్ పూర్ గ్రామంలో మసీదు స్థలం ఎటువంటి ఆక్రమణకు గురికాలేదని ఆ గ్రామానికి చెందిన పలువురు ముస్లీంలు అన్నారు.శనివారం వారు పాపన్నపేటలో మాట్లాడుతూ..పాత మసీదు స్థలంలో కొత్త నిర్మాణం చేపడుతున్నామని పేర్కొన్నారు.మసీదు స్థలాన్ని ఆక్రమించారు అని ఆరోపించడం పూర్తి అవాస్తవమని తెలిపారు.గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.వ్యాఖ్యలను ఖండిస్తున్నామని తెలిపారు.

# దివ్యారాధన కార్తిక దీపారాధన

బషీరాబాద్ నవంబర్ 16 ప్రజా జ్యోతి

కార్తిక మాసం పౌర్ణమినాడు చం ద్రుడు కృత్తికా నక్షత్రంలో సంచరి స్తాడు. కృత్తిక నుంచి కార్తికం అనే పేరు వచ్చి ఈ మాసం కార్తిక మాసంగా పవిత్ర మయింది. ఆదిదేవునికి ఎంతో ప్రీతికరం. శివుడు గంగాదేవి పార్వతిదేవికి ఇష్ట మెన మాసం. ఈ మాసంలో వ్రతాలు నో ములు ఉపవాసాలతోపాటు దీపారాధనకు అత్యంత ప్రాధాన్యత ఉంటుంది. దీపం పర బ్రహ్మ స్వరూపం. ఈశ్వరుడు తేజోమయ మూర్తి. ఆయన కాంతి సోకినప్పుడు మన లోని అజ్ఞానాంధకారాలు తొలగిపోతాయి. 'పరం జ్యోతి'ని ఆరాధన చేస్తున్నామనే అం తర సంస్కారాన్ని కార్తిక దీపం ఉద్దీపనం చేస్తుంది. దీపానికి అంతటి శక్తి ఉంటుంది. ప్రత్యేకించి కార్తిక మాసంలో ఆవునేతితో దీపారాధన అత్యంత పుణ్యదాయకం. వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం బాద్లాపూర్ గ్రామంలో మెట్టు గాయత్రి సాయిలు ఆధ్వర్యంలో ఘనంగా కార్తీక మాసం పౌర్ణమి దేవాలయంలో వెలిగించిన దీపాలు ప్రత్యేక ఆకలి సేటగా నిలిచాయి. కుటుంబ సభ్యులు ఎంతో భక్తితో కార్తీక మాస పర్వదినాన దీపాలతో స్వామివారిని పూజించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చైతన్యానికి ప్రతీక అయిన దీపానికి ఈ మాసంలో ఆధ్యాత్మిక తత్వంలో విశిష్ట స్థా నం వుందన్నారు. ప్రతిరోజు ఉదయం, సాయం త్రం దీపాలు పెట్టమేకాకుండా క్షీరాబ్ది ద్వా దశి,కార్తీక పౌర్ణమి రోజులలో దీపాలను వెలి గిస్తే సర్వపాపహరణం, సర్వదోష నివార ణం అయి పరమేశ్వరుని కృపకు పాత్రుల వుతారని కార్తిక పురాణం చెబుతుందన్నారు.అంత విశిష్టమై దీపం పరబ్రహ్మ స్వరూ పం. పరమేశ్వర అనుగ్రహాన్ని ప్రసాదించే మహామాన్వితమైన దివ్యారాధన దీపారా ధన. త్రికరణశుద్ధిగా భక్తిభావంతో చేసే దీపా రాధన పాపాలను హరించి సకల సౌభా గ్యాలను కలిగిస్తుంది. భగవంతుని అనుగ్ర హాన్ని పొందడానికి, దివ్య జ్ఞానాన్ని సము పార్జించడానికి ఆత్మజ్ఞానాన్ని అర్థం చేసుకో వడానికి దీపారాధన ఒక పవిత్ర సోపానం.చంచలమైన మన



మనస్సును పరమా త్ముని ముందుంచి నిశ్చలమైన ధ్యానదీపం వైపు మళ్లిస్తే.. మన మనస్సు కూడా నిశ్చల మై.. భగవధ్యానంలో నిమగ్న మవుతుంది. దీపారాధన చేయడం అంటే ఆ భగ వంతుని ఆరాధించడమే. ఈ నెల రోజులు దీపాన్ని వెలిగిస్తే తెలిసీ తెలీక చేసే పాపాలన్నీ హరించు కుపోయి మహాశివుని అనుగ్ర హం లభిస్తుంది. ఈ మాసంలో శివాలయంలో దీపాలు వెలిగించి నా, ఇంట్లోనే దేవుని ముందు లేదా తులసికోట ఎదుటదీపం వెలిగించినా మంచి ఫలితం ఉంటుందన్నారు. శివాలయంలో దీపారాధ న చేయడమంటే ముక్కోటి దేవ తలను పూజించడమే అంటారు. సకలపు ణ్య నదులలో స్నానం చేసిన ఫలం వస్తుందన్నారు. ఈ మాసంలో గృహిణులు, యువతులు వేకువనే స్నానం చేసి తులసి కోట ముందు దీపారాధన చేసి గౌరీదేవిని పూజిస్తే ఈశ్వరా నుగ్రహంతో పాటు సౌభాగ్యాన్ని, సకల శుభా లను పొందుతారన్నారు. మాసమంతా స్నాన విధిని పాటించలేనివారు పుణ్యతిథులలో నైనా స్నానం ఆచరించాలన్నారు. ఉపాసనా శక్తిని పెంచుకోవడానికి కార్తిక మాసం అనుకూలమైన సమయం. అలాగే శివకేశవుల ప్రీతికి దీపదానం చేస్తారన్నారు

# ప్రశాంతంగా కుటుంబ సమగ్ర సర్వే పనులు

**-5వేలకుపైగా సర్వే పూర్తి చేశాం**

**-ఎంపీడీవో విశ్వ ప్రసాద్**

తాండూర్ నవంబర్ 16 ప్రజా జ్యోతి:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన కుటుంబ సమగ్ర సర్వే పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని తాండూర్ ఎంపీడీవో విశ్వప్రసాద్ వెల్లడించారు. ఇప్పటివరకు 5వేలకుపైగా కుటుంబాల వివరాలు సేకరించడం జరిగిందన్నారు. మరో 10 వేల కుటుంబాలకు వరకు సర్వే చేయాల్సి ఉంటుందని చెప్పారు. ప్రస్తుతం సర్వే చేస్తున్న పలు గ్రామాలకు చెందిన పంచాయతీ సెక్రెటరీలకు గ్రూప్ త్రీ, గ్రూప్ ఫోర్ పరీక్షల పర్యవేక్షణాధి కారులుగా నియమించడంతో అట్టి గ్రామాలలో సర్వే పనులు తాత్కాలికంగా నిలిపివేషమన్నారు. పరీక్షల అనంతరం సర్వే పనులు యధావిధిగా చేపడతారని ఎంపిటివో చెప్పారు.



శనివారం రోజు తాండూర్ మండలం అంతారం తండాలో కుటుంబ సమగ్ర సర్వేలో భాగంగా ప్రజల నుంచి వివరాలు సేకరిస్తున్న పంచాయతీ కార్యదర్శి సరితా వివరాలు తెలియజేస్తున్న ప్రజలు.

# రజక సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**- అల్లవాడ గ్రామ అధ్యక్షునిగా యాదయ్య**

చేవెళ్ల నవంబర్ 16(ప్రజా జ్యోతి):

చేవెళ్ల మండల పరిధిలోని అల్లవాడ గ్రామంలో రజక సంఘం మండల అధ్యక్షులు శివకుమార్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అల్లవాడ గ్రామ రజక సంఘం అధ్యక్షునిగా యాదయ్య ఉపాధ్యక్షులుగా మహేష్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌరవ అధ్యక్షులు భీమయ్య వెంకటేష్ కోశాధికారి కుమార్ శ్రీకాంత్ సహ కోశాధికారి ప్రవీణ్ శేఖర్ సలహాదారులు హరి వెంకటేష్ శ్రీకాంత్ రవితేజ శివకుమార్ దశరథ్ మల్లేష్ భీమయ్య కార్తీక్ అశోక్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు శివకుమార్ మాట్లాడుతూ... రజక సంఘం అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. గ్రామాలలో సంఘం బలోపేతం చేయాలన్నారు.రజక సంఘం అభివృద్ధికి సంఘ సభ్యుల సహకారంతో తాను ఎల్లవేళలా కృషి చేస్తానని



రజక సంఘం నూతన అధ్యక్షుడు యాదయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మల్లేష్ కుమార్, ప్రభాకర్, గౌరవ అధ్యక్షులు మల్లేష్, రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల కుటుంబాన్ని పరామర్శించిన పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి



చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) :

వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని బి.ఆర్.ఎస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ముబీన్ కొడుకు అనారోగ్యంతో బాధపడుతున్నా విషయాన్ని మండల బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డికి తెలపడంతో బాబు ఆరోగ్యం ఏ విధంగా ఉందని తెలుసుకొని అధైర్య పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకుని ఆరోగ్యంగా మంచిగా ఉండేలా చూసుకోవాలని ముబీన్ కు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు సుధాకర్ రెడ్డి, రాందాస్ నాయక్, పాల నర్సింలు, మఠం రాజశేఖర్, అశోక్ కుమార్, ఎరుకలి కృష్ణయ్య, మొగిలిగిద్ద దాసు, రామకృష్ణ, నర్సింలు, చేవ్వ రమేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటాం

**-పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి**



చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) :

వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల పరిధిలోని మందిపాల్ గ్రామంలో బిఆర్ఎస్ కార్యకర్త బంగ్రామ్ పల్లి కేశవులు మాతృమూర్తి శుక్రవారం సాయంత్రం మరణించడం జరిగింది.ఇట్టి విషయాన్ని గ్రామ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు పరిగి మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి కి తెలపడంతో కార్యకర్త ఇంటికి వచ్చి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి రాందాస్ నాయక్, మఠం రాజశేఖర్, గ్రామ కమిటీ అధ్యక్షులు చెన్నయ్య, వెంకటయ్య, నర్సింలు, సుధీర్ కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## సమగ్ర కుటుంబ సర్వే లో తమ వివరాలను అందించిన మాజీ ఎమ్మెల్యే

పరిగి, నవంబర్ 16 (ప్రజాజ్యోతి):

సమగ్ర కుటుంబ సర్వే లో భాగంగా శనివారం పరిగి మున్సిపల్ పరిధిలోని 14 వ వార్డులో మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి వివరాలను ఎన్యుమారెటర్ సేకరించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే విధంగా సర్వేలు నిర్వహించాలని, ప్రజలలో అయోమయ పరిస్థితి ఏర్పడకుండా వారి సందేహాలను తీరుస్తూ వారు ఇచ్చిన వివరాలను అడిగి నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ మీర్ తాహెర్ అలీ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మెహమూద్ అలీ, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఆర్. ఆంజనేయులు, వార్డు ఆఫీసర్ మ్నెయిన్ తదితరులు పాల్గొన్నారు.

## భూసంపత్తి వారి వరి కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోండి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి నవంబర్ 16:**

నారాయణ పేట జిల్లా మద్దూర్ మండలం దోరేపల్లి గ్రామంలో భూసంపత్తి రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో దొరేపల్లి గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతులు పండించిన పంటను నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా శుభ్రపరిచి కొనుగోలు కేంద్రానికి తీసుకు రాగలరని కోరారు. రైతులందరూ తమ పంటను రైతు ఉత్పత్తి కేంద్రంలో విక్రయించి లాభంతో రైతులందరికీ లాభం చేకూరుస్తుందని భూసంపత్తి ఆఫ్ పి ఓ సీఈఓ దశరథ్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మొబైలేసర్ వెంకటయ్య సార్ మరియు డైరెక్టర్లు నాగరాజు బిచ్చప్ప పూర్య నాయక్ దొరెప్ప దోరేపల్లి మాజీ ఉపసర్పంచ్ వెంకట్ రాములు వెంకట్రాములు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రసన్న కుమార్ జన్మదిన వేడుకలు ...

**-శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్**



**బాలానగర్, నవంబర్ 16 (ప్రజా జ్యోతి) :**

కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం కూకట్ పల్లి నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ నేతృత్వంలో బాలానగర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టే ప్రసన్న కుమార్ జన్మదిన సందర్భంగా వారికి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజవర్గం ఏ బ్లాక్, బి బ్లాక్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లు, మహిళా నాయకురాలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీ విష్ణు, శివాలయంలో అన్నదానం వితరణ

**శామీర్ పేట్ ,నవంబర్ 16,(ప్రజాజ్యోతి)**

ఉద్దెమర్రి శ్రీ విష్ణు, శివాలయం వద్ద అన్నదానం నిర్వహించారు. మూడు చింతలపల్లి మండలం ఉద్దెమర్రి పరిధిలోని పురాతనమైన అక్కన్న, మాదన్నల నాటి శ్రీ విష్ణు, శివాలయంలో శనివారం యాదాద్రి జిల్లా తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామానికి చెందిన గడ్డమీది శంకరయ్య గౌడ్ భాగ్యలక్ష్మీ కుమారులు నరేష్ గౌడ్, హరీష్ గౌడ్ మరియు శామీర్ పేట్ మండలం తుర్కపల్లి గ్రామానికి చెందిన బుయ్య శ్రీనివాస్ గౌడ్ విజయలక్ష్మి కుమారులు కార్తిక్ గౌడ్, శరత్ గౌడ్ కుటుంబ సభ్యులు అన్నదానం నిర్వహించారు.అన్నదానం నిర్వహించిన దాతలను దేవాలయం కమిటీ శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు.

# పింఛన్లు పెంచే వరకు ఉద్యమం ఆపే ప్రసక్తే లేదు

- విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య
- ఈ నెల 18 నుంచి 23 వరకు కలెక్టరేట్ల వద్ద దీక్షలు
- 26న పింఛనుదారులతో చలో హైదరాబాద్
- దీక్షల్లో ఏ ప్రమాదం వాటిల్లిన ప్రభుత్వానిదే బాధ్యత



**యాచారం, నవంబర్ 16 (ప్రజాజ్యోతి):**

హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా వాటి అమలులో జాప్యం వహిస్తుందని విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య అన్నారు. శనివారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఆసరా పింఛన్లు పెంచుతామని నమ్మబలికి దాదాపు ఏడాది అవుతున్న హామీలన్నీ మాటలకే పరిమితమయ్యాయని పై పెచ్చు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. పింఛన్ల పెంపు సాధనకై నవంబర్ 18 నుండి 23 వరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టరేట్ల ముందు రిలే నిరాహార దీక్షలకు పూనుకున్నామని అన్నారు. దీక్షల క్రమంలో వికలాంగులకు ఏ ప్రమాదం వాటిల్లిన ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని లేని క్రమంలో విహెచ్పిఎస్ చూస్తూ ఊరుకోదని అన్నారు. దీక్ష కొనసాగే సమయం వరకు హామీలను నెరవేర్చాలని లేని క్రమంలో నవంబర్ 26న లక్షలాది మంది పింఛనుదారులతో చలో హైదరాబాద్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పింఛన్లు పెంచే వరకు ఉద్యమాన్ని ఆపే ప్రసక్తే లేదన్నారు. పింఛన్ల పెంపు సాధనకై ప్రభుత్వం దిగివచ్చి హామీలు నెరవేర్చేలా పింఛనుదారులంతా సమిష్టిగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. రిలే నిరాహార దీక్షల్లో, చలో హైదరాబాద్ లో పింఛను దారులంతా అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ఉద్దెమర్రి లో వైభవంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం

**శామీర్ పేట్, నవంబర్ 16,(ప్రజాజ్యోతి)**

ఉద్దెమర్రి శ్రీ విష్ణు శివాలయంలో పవిత్రమైన కార్తీక మాసం సందర్భంగా కమిటీ ఆధ్వర్యంలో శనివారం పుణ్య దంపతులచే నిర్వహించిన సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం, అంగరంగ వైభవంగా నిర్వహించారు. మేడ్చల్ జిల్లా, మూడుచింతలపల్లి మండలం ఉద్దెమర్రి లో అతిపురాతనమైన దేవాలయంలో (అక్కన్న మాదన్నలు) శ్రీ విష్ణు శివాలయంలో పుణ్య దంపతులు భక్తి శ్రద్ధలతో సాంప్రదాయ దుస్తులతో పూజలో పాల్గొన్నారు. కార్తీక మాసం పురస్కరించుకుని సామూహిక కుంకుమార్చన, గణపతి పూజ, సత్యనారాయణ స్వామి వ్రతం, నవగ్రహ పూజలు, అష్టదిక్పాలక పూజలు, పంచలోకపాలన పూజలు, వేదమంత్రోచ్ఛరణాల మధ్య కన్నుల పండువగా జరిగింది. ఆలయ పూజారి శ్రీ త్రిగుళ్ల వెంకటేశ్వర శర్మ సత్యనారాయణ స్వామి వ్రత కథా ప్రవచనం కడు రమ్యంగా వ్రత కథలో ఉన్న నీగుడు రహస్యలను విడమర్చి వివరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ ఆడేపు ఉమా మహేశ్వరీ మాట్లాడుతూ.. సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు చేయడం ఆ భగవంతుని సంకల్పమని, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరమ్మన్నారు.



ఇటువంటి సామూహిక వ్రత కార్యక్రమం చేయడం వల్ల తమ కుటుంబాలతో పాటు ఈ ప్రాంత ప్రజలకు మంచి జరుగుతుందని,అలానే ప్రజా శ్రేయస్సుకు లోక కళ్యాణ నిమిత్తం ఇటువంటి పుణ్య వ్రతాలు నిర్వహించడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని అన్నారు. ఈ సంకల్ప వ్రత కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు భారీ ఎత్తున పాల్గొనగా తీర్థ ప్రసాదాలతో పాటుగా అన్నప్రసాదం నిర్వహించగా స్వీకరించారు.

## భూగర్భ డ్రైనేజీ సమస్యను శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలి

- కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్

**బాలానగర్, నవంబర్ 16 (ప్రజా జ్యోతి) :**



ఫతేనగర్ డివిజన్ పరిధిలో గల భూగర్భ డ్రైనేజీ సమస్యను శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులకు స్థానిక కార్పొరేటర్ మండల సతీష్ గౌడ్ సూచించారు. కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని హెచ్ పి రోడ్డు లో జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఫతేనగర్ డివిజన్ హెచ్ పి రోడ్డు గాయత్రి మందిర్ రోడ్డులో గత దశాబ్దాల కాలం నుండి భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ సమస్యలతో స్థానిక బస్తీవాసులు అనేక ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. గత జనవరి ఫిబ్రవరి మాసంలో కార్పొరేటర్ సతీష్ గౌడ్ హెచ్చి రోడ్డులో గాయత్రి మందిరంలో పర్యటించి నూతనంగా డ్రైనేజీ వ్యవస్థను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో చేయించినట్లు కారొపరేటర్ తెలిపారు. ఇలా ఉండగా రోడ్డు మిగిలి ఉండడం వల్ల ఆయా రోడ్డు కొరకు కూడా నిధులను మంజూరు చేయించుకుని అతి త్వరలో రోడ్డు పనులు ప్రారంభించి ప్రారంభమయ్యేలా చూడాలని సర్కిల్ డీఈ శంకర్ నాయక్ కు కార్పొరేటర్ సూచించారు. అందుకు వెంటనే స్పందించిన డీఈ శంకర నాయక్ వారం రోజుల్లో డ్రైనేజీ వ్యవస్థను ఎట్టి పరిస్థితుల్లో రోడ్డును ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ప్రజలకు అధికారులు హామీ ఇచ్చారు. బస్తీలలో ఎవరికి ఎలాంటి సమస్యలు వచ్చినా తక్షణమే తన దృష్టికి తీసుకువస్తే అధికారుల దృష్టికి తీసుకువెళ్లి అక్కడికక్కడే సమస్యలను పరిష్కరిస్తానని సతీష్ గౌడ్ బస్తీ వాసులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ రాధాకృష్ణ, తూము జగదీష్, తూము శ్రీను పటేల్, మల్లికార్జున్, ప్రీతం బాబురావు, శ్రీనివాస్, ఎలిజిబెత్ తదితరులు పాల్గొన్నారు.

# కులగణనపై సర్వే నిర్వహిస్తున్న అధికారులతో సమీక్ష సమావేశం

**– కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్**

**కూకట్ పల్లి, నవంబర్ 16 (ప్రజా జ్యోతి) :**

కూకట్ పల్లి నియోజకవర్గంలో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వే పై నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ శనివారం పార్టీ నాయకులతోను ఆటు అధికారులతోనూ చర్చించారు. ముందుగా బాలానగర్ లోని పార్టీ కార్యాలయంలో బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులతో సమగ్ర సర్వేపై విపులంగా చర్చించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కార్యక్రమం కావడంతో సమగ్రసర్వే విజయవంతం కావడానికి పార్టీ పరంగా తీసుకోవాల్సిన చర్యలను ఆయన నాయకులకు, కార్యకర్తలకు వివరించారు. సర్వేను విజయవంతం చేయడానికి అవసరమైన సందర్భంలో పార్టీ కార్యకర్తలు అధికారులకు సహకరించాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువు మేరకు గడువు లోపల అధికారులు పూర్తిచేసేలా చూడాలని దిశానిర్దేశం చేశారు. అనంతరం కులగణనపై సర్వే నిర్వహిస్తున్న అధికారులతో బాలానగర్ లోని వార్డు కార్యాలయంలో రమేష్ సమీక్ష సమావేశం నిర్వహించారు. సర్వే కోసం



ఇంటింటికి వెళ్ళినప్పుడు అధికారులు ఎదుర్కొంటున్న సమస్యలపై అక్కడ పడుతున్న సమయం, ప్రజల నుంచి ఎలాంటి సహకారం అందుతుందన్న దానిపై అధికారులతో చర్చించారు. ప్రజల నుంచి సరైన స్పందన ఉంటుందా లేదా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. సమగ్ర సర్వేపై ప్రజల్లో అవగాహన కోసం ఏమైనా చర్యలు తీసుకోవాల్సి ఉందా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షలు సజావుగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**–పరీక్ష కేంద్రాలను సందర్శించిన సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్**

**తాండూర్ నవంబర్ 16 ప్రజా జ్యోతి :**

తాండూర్ పట్టణంలో జరగనున్న టీజీపిఎస్ఈ పోటీపరీక్షలైన గ్రూప్ త్రీ పరీక్షలు సజీవుగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు తాండూరు సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలు రాసే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా తగు చర్యలు తీసుకున్నామన్నారు. అదేవిధంగా పరీక్ష పత్రాల తరలింపు పరీక్ష నిర్వహణ వంటి వాటిపై ఎలాంటి తప్పిదాలు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులను సబ్ కలెక్టర్ ఆదేశించారు. అలాగే పరీక్ష పత్రాలు తరలించే రూటు మ్యాపు తో పాటు



పర్యవేక్షణ అధికారులు పరీక్ష నిర్వాహక అధికారులతో పాటు డిపార్ట్మెంట్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

# కులాంతర వివాహం చెసుకన్న దళిత యువతి రేణుక ది ఆత్మహత్య కాదు హత్యే





**–డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్**

**రాయపోల్ నవంబర్ 16 ప్రజా జ్యోతి**

కులాంతర వివాహం చెసుకున్న దళిత యువతి మైసని రేణుక ది ఆత్మహత్య కాదాని హత్య చెశారనె అనుమానం వున్నందున హత్య కేసుగా మార్చాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ ,డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఎగొండ స్వామి లు డిమాండ్ చేశారు. రేణుక మరణించిన సంఘటన పై డిబిఎఫ్ బృందం బాధిత కుటుంబ సభ్యులు, బంధువులు,పోలీసుల ను కలిసి శనివారంనాడు వివరాలను తెలుసుకుంది.ఈ సందర్భంగా డిబిఎఫ్ నేతలు పి.శంకర్, ఎగొండ స్వామి లు మాట్లాడుతూ వర్గల్ మండలం మాదారం గ్రామానికి చెందిన దళితులైన మైసని శంకరయ్య,శంకరవ్వల మొదటి కూతురు మైసని రేణుక (22) ఇంటర్మీడియట్ పూర్తి చేసి గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రి లో ల్యాబ్ టెక్నిషయన్ గా పని చెస్తుందన్నారు.తన అమ్మమ్మ గ్రామం మైలారం కు చెందిన దళితెతరుడైన బాను ను ప్రేమించి కులాంతర వివాహం చెసుకున్నది..వివాహం చెసుకున్న నాటి నుండి అత్తగారి ఇంట్లోకి రానివ్వనియ్యకుండా కుల వివక్షకు గురి చెసి విడదీసెందుకు నాటి గౌరారం ఎస్.ఐ తో కలిసి విఫలయత్నం చేయగా పోలీస్ ఉన్నతాధికారులు మైలారం గ్రామస్తుల పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చెసి నాటి గౌరారం ఎస్.ఐని సస్పెండ్ సైతం చేశారన్నారు. అత్తగారింటికి రానియ్యకపొవడంతో గజ్వేల్ లో ఇల్లు అద్దెకు తీసుకొని నివసిస్తున్నారు.ఇటివల కాలంలో భర్త బాను వారి తల్లిదండ్రులు తరుచు కులం పేరుతో అవమానిస్తునెవున్నారని తెలిపారు. ఈ నెల 13 వ తేదిన మైలారం లో తన కులస్తుడు మరణించడంతో మృతురాలు రేణుక తన అత్తగారి ఇంటికి వెళ్ళి సుషి పాటిస్తానని అత్త,మామ,గ్రామ పెద్దలతో చర్చించగా అత్త మామ నిరాకరించడంతో మరొకసారి వివాదం జరిగిందన్నారు.ఇదె అదునుగా బావించి బార్యను వదులు కొవడానికి నిందితుడు బాను తన బార్య పై తప్పుడు ఆరోపణలతో విడియో రికార్డింగ్ చెసి చనిపొతానని వాట్సప్ స్టెటస్ పెట్టుకొని బెదిరింపులకు పాల్పడి ప్రజ్ఞా పూర్ కు రమ్మని బార్యకు కలవకుండనె పారిపొయాడని ఇటువంటి పరిస్థితుల్లో రేణుక అనుమానస్పద స్థితిలో మరణించిందని కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చెస్తున్నందున రేణుక మరణాన్ని గజ్వేల్ పొలీసులు నమోదు చెసిన ఆత్మహత్య, ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసును హత్య కేసుగా మార్చి సమగ్రంగా విచారణ చేయాలని,నిందితులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి చట్టం ప్రకారం న్యాయం చేయాలని కోరారు.

## జిహెచ్ఎంసి కార్మికులకు దుప్పట్ల పంపిణీ చేసిన శ్రేష్ట ఐ క్లినిక్ డా.గుమ్మడి కిరణ్, స్వప్న...



**కూకట్ పల్లి, నవంబర్ 16 (ప్రజా జ్యోతి) :**

కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ డివిజన్ పరిధిలోని గుమ్మడి రాజలింగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రేష్ట ఐ క్లినిక్ డా.గుమ్మడి కిరణ్, స్వప్న శీతాకాలంలో చలిని దృష్టిలో పెట్టుకొని శనివారం పది మంది జిహెచ్ఎంసి కార్మికులకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ గుమ్మడి కిరణ్ మాట్లాడుతూ గత పదమూడు సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం గుమ్మడి రాజలింగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో వందలాది మందికి నిరుపేద కుటుంబాలకు చెందిన వ్యక్తులకు అన్నదానం, అలాగే చలికాలంలో దుప్పట్లను పంపిణీ చేయడం జరుగుతుందని తెలియజేశారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాలలో నివసించే నిరుపేదలకు ఐ క్యాంపులు నిర్వహించి, కంటికి సంబంధించిన పరీక్షలు చేసి, కళ్ళజోళ్ళు ఉచితంగా అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ అంజిబాబు నాగుల, జర్నలిస్ట్ పుట్టి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వే వివరాలను పక్కాగా నమోదు చేయాలి

**–జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి**



**శామీర్ పేట్, నవంబర్ 16,(ప్రజాజ్యోతి)**

సమగ్ర కుటుంబ సర్వేలో ఏ ఒక్క ఇంటిని మినాయించకుండా పక్కాగా సర్వే నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయెందర్ రెడ్డి నిర్వాహకులకు ఆదేశించారు. శనివారం శామీర్ పేట్ లో ఎన్యుమరేటర్లు నిర్వహిస్తున్న కుటుంబాల వివరాల సేకరణను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక ,ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వివరాల కోసం నిర్వహిస్తున్న సర్వేను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. సర్వే వివరాలను క్షుణ్ణంగా పర్యవేక్షణ చేయాలని సూపర్వైజర్ లను ఆదేశించారు. కుటుంబ వివరాల సేకరణలో ఎలాంటి తప్పులు లేకుండా నమోదు చేసుకోవాలన్నారు. ప్రొఫార్మాలను జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు.

## ఆర్టీసీ బస్సు ప్రయాణం సురక్షితం.



రాయపోల్ నవంబర్ 16 ప్రజా జ్యోతి

ఆర్టీసీ బస్సు ప్రయాణం ప్రయాణికులకు ఎంతో సురక్షితమని ఆర్టీసీ వి బి ఓ అధికారులు ఆర్ పి రెడ్డి. జయేందర్ రెడ్డిలు అన్నారు. శనివారం రాయపోల్ మండలంలోని పెద్ద ఆరేపల్లి గ్రామంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపో ఆధ్వర్యంలో వికలాంగులకు ఆర్టీసీ రాయితీపై బస్సు పాసులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆర్టీసీ అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని గుర్తు చేశారు. ప్రైవేట్ వాహనాల్లో వెళ్లకుండా ప్రజలు ఆర్టీసీని వినియోగించుకోవాలని సూచించారు. ఆర్టీసీ సమస్త ప్రజలకు ఎన్నో సదుపాయాలు కల్పిస్తుందని. ముఖ్యంగా వికలాంగులకు బస్ పాసులు. విద్యార్థులకు బస్సు పాసులు. మరియు మహిళలకు ఉచితప్రయాణం తోపాటు వివిధ ప్రాంతాలకు వెళ్లి ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆర్టీసీ వివిధ రూట్లలో బస్సులను నడిపిస్తుందని దీంతో ప్రయాణికులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని వారు పేర్కొన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి గమ్యస్థానాలకు చేరుకోవడానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ప్రైవేట్ వాహనాలకు ఆశ్రయించకుండా ప్రజలందరూ ఆర్టీసీ బస్సులను ఆదరించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ మాజీ ఉప సర్పంచ్ కిరణ్ కుమార్. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలను తీర్చే దైవం హరిహర సుతుడు అయ్యప్ప : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కుత్బుల్లాపూర్ నవంబర్ 16(ప్రజా జ్యోతి )

125 - గాజుల రామారం డివిజన్ కైసర్ నగర్ లో నిర్వహించిన అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ హరిహరసుతుడు అయ్యప్పను కొలవడం ద్వారా ఆపదలు తొలగి అష్టైశ్వర్యాలు, సుఖ సంతోషాలు చేకూరుతాయి. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, డివిజన్ బిఆర్ఎస్ జనరల్ సెక్రెటరీ ఇబ్రహీం ఖాన్, నాయకులు వహీద్, లింగం, జునాయిద్, సయ్యద్ ఆసిఫ్, ప్రసాద్, ఎర్ర సాయి కిరణ్, కార్యక్రమ నిర్వాహకులు మద్దెల సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

# ఒకరిపై హత్యాయత్నం.. ఐదుగురు అరెస్టు

- మరో నలుగురు పరారిలో
- ఎస్ఐ వివరాలు వెల్లడి



తొగుట, నవంబర్ 16(ప్రజాజ్యోతి):

తమ ప్లాట్ల విషయంలో అడ్డుగా ఉన్నాడని, అడ్డు తొలగించుకోవడానికి హత్యాయత్నానికి పాల్పడిన ఐదుగురు అరెస్టు కాగా మరో నలుగురు పరారీలో ఉన్నారని తొగుట ఎస్ఐ తెలిపారు. సంబంధించిన వివరాలను శనివారం ఎస్ఐ వెల్లడించారు. ఆర్అండ్ఆర్ కాలనీ తొగుట మండలం లక్ష్మాపూర్ కు చెందిన పిట్ల రాజు అదే గ్రామానికి చెందిన కమకరాజు, మాజీ సర్పంచ్ స్వామి, కరుణాకర్ ప్లాట్ల విషయంలో, పెద్దమ్మ గుడి విషయంలో రెచ్చగొట్టే విధంగా అవమానపరుస్తూ పిట్టల రాజు పోస్టులు పెట్టడం జరిగింది. ఎలాగైనా రాజు అడ్డు తొలగించుకోవాలని ఆ ముగ్గురు వ్యక్తులు పథకం పన్నారు. పథకం ప్రకారం చంపాలని అనుకున్నారు. కనకరాజు ఈ విషయాన్ని తుక్కాపూర్ గ్రామానికి చెందిన నగేష్ ,రాంపూర్ కు చెందిన భిక్షపతి లకు చెప్పగా సరేనన్నారు. అదే విధంగా ఇంద్ర నగర్ చెందిన సాగర్ కు చెప్పగా తన స్నేహితులు గణేష్, ఫిరోజ్, వాజిద్, మురళీకృష్ణలతో కలిసి రాజును చంపితే రూ. యాభై వేలు ఇవ్వమనగా స్వామి , కరుణాకర్ ఒప్పుకున్నారు. ఈనెల పదకొండున పిట్ల రాజు రాంపూర్ గ్రామంలో కౌలుకు చేస్తున్న వ్యవసాయ పొలానికి వస్తున్న క్రమంలో సాయంత్రం ఐదు గంటల సమయంలో ముగ్గురు కలిసి బీరు బాటిల్ , రాళ్లతో బలంగా రాజు తలపై కొట్టగా కింద పడ్డారు. వెంటనే నిందితులు అక్కడి నుండి వెళ్లిపోయారు. కొంతమంది రాజును చూసి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు, చికిత్స కోసం హాస్పిటల్ కు తరలించారు. కాగా శనివారం ఆర్అండ్ఆర్ కాలనీ లో నివాసం ఉంటున్న నిందితులు ఐదుగురిని అదుపులోకి తీసుకుని డిమాండ్ కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. మిగతా నలుగురు పరారీలో ఉన్నారని, త్వరలో పట్టుకుంటామని తెలిపారు.

# స్వాతి కుటుంబానికి వెంటనే న్యాయం చేయాలి

- ఏబీవీపీ జాయింట్ సెక్రటరీ వంగ సంజీవరెడ్డి
- ఐఐఐటి ముట్టడికి వెళ్తున్న సంజీవరెడ్డి ముందస్తు అరెస్టు




యాచారం, నవంబర్ 16 (ప్రజాజ్యోతి):

ఏబీవీపీ గ్రేటర్ హైదరాబాద్ జాయింట్ సెక్రటరి వంగ సంజీవ రెడ్డిని శనివారం పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. బాసర ఐఐఐటీలో పీయూసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న స్వాతి ప్రియ ఈనెల 12 న హాస్టల్ గదిలో ఫ్యాన్కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. మృతి చెందిన స్వాతి కుటుంబానికి ఎలాగైనా న్యాయం చేయాలని ఏబీవీపీ రాష్ట్ర శాఖ బాసర ఐఐఐటి ముట్టడికి పిలుపునిచ్చింది. ఈ క్రమంలో ముట్టడికి బయలుదేరుతున్నారన్న సమాచారంతో గ్రేటర్ హైదరాబాద్ జాయింట్ సెక్రటరి వంగ సంజీవ రెడ్డి ని పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. సంజీవరెడ్డి మాట్లాడుతూ మృతి చెందిన స్వాతి కుటుంబానికి న్యాయం చేయాలని విద్యార్థి నాయకులు డిమాండ్ చేయడంతో వారిపై దాడి చేసిన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ట్రిపుల్ ఐటీ లో జరుగుతున్న ఆత్మహత్యలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆత్మహత్య చేసుకున్న స్వాతి కుటుంబానికి వెంటనే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# నవ జాత శిశువుకు విజయవంతంగా చికిత్స

- అపోలో వైద్యుల నైపుణ్యానికి నిదర్శనం

శేరిలింగంపల్లి,నవంబర్16 (ప్రజాజ్యోతి):

ఇది అత్యంత కష్టమైన పని. ఎందుకంటే,నెలలు నిండకుండానే బిడ్డ జన్మించింది.ఆ బిడ్డకు వైద్యం చేయాలంటే ఎంతో నైపుణ్యం కావాలి. అందుకే, టెన్షన్ కు ఫుల్‌స్టాప్ పడింది.వైద్యుల కృషి ఫలించింది. కేవలం 28 వారాలలో జన్మించిన, 760 గ్రాముల బరువు గల శిశువుకు కొత్త జీవితాన్ని ఇచ్చారు.ప్రాణాపాయ పరిస్థితులను అధిగమించేలా చేశారు.ఆరోగ్యంగా బిడ్డను డిశ్చార్జ్ కూడా చేశారు.ఇది అపోలో క్రెడిల్, చిల్డ్రన్స్ హాస్పిటల్ అధునాతన సాంకేతికత, నియోనాటల్ ఐసీయూ కేర్ నైపుణ్యం,వైద్యుల కృషికి నిలువుటద్దంగా నిలిచింది. 2024, ఆగస్టు 31వ తేదీన యూసుఫ్ గూడ రాజమోహన్ రెడ్డి, కవిత దంపతుల బిడ్డను అపోలో క్రెడిల్, చిల్డ్రన్స్ హాస్పిటల్, జూబ్లీహిల్స్‌కు 24\7 అత్యవసర సర్వీస్ ద్వారా తరలించారు. ఈ సర్వీస్ ప్రత్యేకంగా శిశువులను తరలించడానికి ఉద్దేశించినది. ఇందులో నిపుణులైన వైద్య, నర్సింగ్ బృందాలు ఉంటాయి. ఇందులో ట్రాన్స్‌పోర్ట్ ఇన్క్యుబేటర్లు, వెంటిలేటర్లతో కూడిన మొబైల్ నియోనాటల్ కేర్ యూనిట్ కూడా కలదు.ఈ శిశువు ముందుగా జన్మించింది. చాలా తక్కువ బరువు కలిగి ఉంది. దీంతో ఈ నవ జాత శిశువు పుట్టిన దగ్గర నుంచి అనేక సవాళ్లను ఎదుర్కొంది. మూడో రోజు శిశువు కడుపు ఎక్స్‌రే తీయగా.. పేగు చీలిక కారణంగా న్యుమోపెరిటోనియం ఉన్నట్లు గుర్తించారు. నవ జాత శిశువు ఆహారం తీసుకోవడంలో సమస్య వచ్చింది. మొదట కడుపులో పెరిటోనియల్ డ్రైన్ (చిన్న గొట్టం) ఉంచి శిశువును హీమోడైనమికల్‌గా స్థిరంగా ఉంచారు. అయితే, కడుపు ఉబ్బరం వేగంగా పెరగడంతో ల్యాపరోటమీ (శస్త్రచికిత్స) చేయాల్సి వచ్చింది. శస్త్రచికిత్స సమయంలో పెద్ద గ్యాస్ట్రిక్ వాల్ చీలిక కనిపించగా, దానికి చికిత్స చేసి, ఫీడింగ్ జెజునోస్టమీ (చిన్న ప్రేగు ద్వారా ఆహారం అందించే గొట్టం) ఉంచారు. శిశువుకు క్రమంగా ఆహార పరిమాణాన్ని పెంచుతూ ఆహారం అందించారు.ఈ చికిత్సకు రెండు నెలలు పట్టింది. నియోనాటల్ ఐసీయూ (ఎన్ఐసీయూ)లో సంరక్షణ పొందిన శిశువును 1.56 కిలోల బరువుతో ఆరోగ్యవంతమైన స్థితిలో డిశ్చార్జ్ చేశారు. ఈ విజయానికి అపోలో క్రెడిల్ పీడియాట్రిక్ సర్జరీ టీమ్, డాక్టర్ లలితేందు కుమార్ ఆధ్వర్యంలో పని చేసిన వైద్య బృందం, అనస్థటిస్ట్ డాక్టర్ విశ్వనాథ్, ఎన్ఐసీయూ నిపుణుడు డాక్టర్ కృష్ణ స్వరూప్ రెడ్డి, పాల్గొన్నారు.ఈ సందర్భంగా అపోలో క్రెడిల్, చిల్డ్రన్స్ హాస్పిటల్ పీడియాట్రిక్ సర్జరీ నిపుణుడు డాక్టర్ కే లలితేందు కుమార్ మాట్లాడుతూ ఈ శిశువు జర్నీలో ప్రతి మెట్టు సవాలుగా నిలిచిందన్నారు. అత్యంత క్లిష్టమైన, అధిక ప్రమాదంలో ఉన్న శిశువుకు చికిత్స అందించడం నైపుణ్యం, నిబద్ధతకు ఈ కేసు ఒక ఉదాహరణ అన్నారు.ఈ సందర్భంగా అపోలో క్రెడిల్, చిల్డ్రన్స్ హాస్పిటల్ సీనియర్ కన్సల్టెంట్ నియోనటాలజీ, పీడియాట్రిక్స్ నిపుణుడు డాక్టర్ కృష్ణ స్వరూప్ రెడ్డి మాట్లాడుతూ అపోలో హాస్పిటల్‌లోని ఎన్ఐసీయూ ప్రతి చిన్న విషయాన్ని నిశితంగా పర్యవేక్షించిందని తెలిపారు.

# సుస్థిర వ్యవసాయం వైపు వేద్దాం ముందడుగు

**– వేస్ట్ డికంపోజర్ తయారీపై రైతులకి అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ విస్తీర్ణ అధికారి సంతోష్**

**కంగ్టి, నవంబర్16(ప్రజాజ్యోతి)**

సంగారెడ్డి జిల్లా కంగ్టి మండలం నాగూర్ కె గ్రామ శివారులో నీ రైతు క్షేత్రములో వేస్ట్ డీకంపోజర్ తయారీ మరియు వాడకంపై ప్రదర్శన క్షేత్రం నిర్వహించారు. వేస్ట్ ఢీకంపోజర్ వ్యవసాయంలో వినూత్న విప్లవానికి నాందిగా నిలుస్తుందిని వేస్ట్ డీకంపోజర్ కేవలం 20 రూపాయలతో కొనుగోలు చేసిన ఒక చిన్న బాటిల్ సేద్య స్తితిగతులను మార్చేస్తుందని దీనితో తయారు చేసిన ద్రావణాన్ని ఎకరాకు 200 లీటర్ల చొప్పున 6 రోజుల వ్యవధితో 4 సార్లు అందిస్తే చాలు భూమిలో సేంద్రీయ కర్బనశాతం అనూహ్యంగా పెరిగి దీనివల్ల టన్నులకొద్దీ పశు వుల ఎరువు వాడకుండానే రైతులు సులభంగా పంటలు పండించవచ్చు చీడపీడల సమస్యను అధిగమించవచ్చు అని సంతోష్ రైతులకి తెలిపారు.

**వేస్ట్ డికంపోజర్ అంటే ఏమిటి**

ఇది స్థానిక ఆవు పేడ నుండి అభివృద్ధి చేయబడిన సూక్ష్మజీవుల కన్సార్టియం, ఇది నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు బయోఫెర్టిలైజర్ మరియు బయోకంట్రోల్ ఏజెంట్‌గా కూడా పనిచేస్తుంది . వేస్ట్ డికంపోజర్ యొక్క గుణకారం మరియు అప్లికేషన్ చాలా సులభం మరియు ఎక్కువ నైపుణ్యం అవసరం లేదు. ఇది ఉత్పత్తి రైతులకు స్నేహపూర్వకంగా మారుతుంది.



**వేస్ట్ డెకంపోజర్ తయారీ విధానం..**

ఒక ప్రత్యేక బకెట్‌లో 2 కిలోల బెల్లం యొక్క సజాతీయ ద్రావణాన్ని తయారు చేసి, ఈ ద్రావణాన్ని నీటిలో పోయాలి . 2. వేస్ట్ డికంపోజర్ మదర్ కల్చర్ యొక్క మొదటి కొనుగోలు కోసం దానిని విశ్వసనీయ మూలం నుండి పొందండి. డ్రమ్‌లోని మంచినీటి ద్రావణంలో 30గ్రా మదర్ కల్చర్ వేసి బాగా కలపాలి.

**వేస్ట్ డికంపోజర్ స్ప్రే ప్రయోజనాలు ఏమిటి**

వేస్ట్ డికంపోజర్‌తో ఫోలియర్ స్ప్రే వివిధ పంటలలో అన్ని రకాల బ్యాక్టీరియా, ఫంగల్ మరియు వైరల్ వ్యాధులను సమర్ధవంతంగా నియంత్రిస్తుంది . రైతులు రసాయనిక ఎరువులు, పురుగుమందులు వాడకుండా కుళ్లిపోయిన వ్యర్థాలతో వ్యవసాయం చేయవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో గుండప్ప , మారుతి, ఆలూరే,రైతులు పాల్గొన్నారు.

# మాల సదర్ సంఘం సభ్యుల ఆందోళన

**సిద్దిపేట ప్రజాజ్యోతి :**

సిద్దిపేట పట్టణంలో మోడ్రన్ బస్టాండ్ సమీపంలో ఫిషరీస్ కార్యాలయం వెనకాల ఉన్న ఖాళీ స్థలం తమదేనంటూ సిద్దిపేట మాల సదర్ సంఘం సభ్యులు శనివారం ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు ఎర్ర పురుషోత్తం ప్రధాన కార్యదర్శి గ్యాదరి వెంకటస్వామి మాట్లాడుతూ సర్వేనెంబర్ 1551లో తమ పూర్వీకుల సమాధులు ఉండేవని అప్పట్లో 3 గుంటల భూమి ఉండేదని తెలిపారు. కానీ ప్రస్తుతం అక్కడ 250 గజాల స్థలం మాత్రమే మిగిలిందని అట్టి స్థలాన్ని కూడా మున్సిపల్ అధికారులు మళ్లీ బోర్డు పెట్టి కబ్జా చేయాలని చూస్తున్నారని ఆరోపించారు.ఇట్టి స్థలం తమ పూర్వీకుల నుండి మాల సంఘం ఆధీనంలోనే ఉందని అక్కడ పూర్వీకుల సమాధులు కూడా ఉన్నాయని తెలిపారు. అక్కడ ఉన్న సమాధులను తొలగించడంతో ఈ సంవత్సరం జనవరిలో అక్కడ గొడవలు కూడా జరగడంతో సంబంధిత అధికారులు వచ్చి దీపావళి వరకు ఈ విషయాన్ని పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ 10 నెలల కాలంగా అక్కడ మాల సదర్ సంఘం బోర్డును కూడా ఏర్పాటు చేశామని సభ్యులు తెలిపారు. అయితే దీపావళి వరకు సమస్యను పరిష్కరిస్తామని చెప్పిన అధికారులు మళ్లీ రెండు రోజుల



క్రితం ఇట్టి స్థలం మున్సిపాలిటీకి చెందుతుందని బోర్డు పాతారని సభ్యులు అన్నారు. దీంతో శనివారం మాల సదర్ సంఘం ఆధ్వర్యంలో సుమారు 400 మంది పురుషులు, మహిళలు కలిసి స్థలం వద్దకు చేరుకొని ఆందోళన చేసి మున్సిపల్ బోర్డును తొలగించినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ సిబ్బంది, పోలీసులు స్థలం వద్దకు చేరుకోగా మాల సంఘం సభ్యులు విషయాన్ని పూర్తిగా వారికి వివరించి అనంతరం స్థానిక ఎమ్మార్వో కార్యాలయం వద్దకు ర్యాలీగా వెళ్లి అట్టి స్థలం పై హక్కు పత్రాన్ని సంఘానికి అందజేయవలసిందిగా వినతి పత్రాన్ని సమర్పించారు. కార్యక్రమంలో మాల సంఘం సభ్యులు, కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ పై దాడి కేసులో విచారణ కొనసాగుతుంది

**– అడిషనల్ డీజీ మహేష్ భగవత్**

**వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 16(ప్రజా జ్యోతి):**

లగచర్లలో కలెక్టర్ పై దాడి కేసులో విచారణ ఇంకా కొనసాగుతుందని అడిషనల్ డీజీ మహేష్ భగవత్ అన్నారు. శనివారం ఉదయం నుండి వికారాబాద్ లో లగచర్ల ఘటనపై ఎస్పీ కార్యాలయంలో చాలాసేపు అధికారులతో మాట్లాడారు. అదేవిధంగా వికారాబాద్ జిల్లా కలెక్టర్ తో సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడటానికి ని నిరాకరించిన అడిషనల్ డీజీ వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ లో రెండు గంటల పాటు జిల్లా కలెక్టర్ తో సమావేశం అయిన అనంతరం తిరిగి ఎస్పీ కార్యాలయం కు వెళ్లినారు. ఎస్పీ కార్యాలయంలో, అదేవిధంగా కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ డీజీ మహేష్ భగవత్ తో మాట్లాడడానికి మీడియా ప్రయత్నం చేసినా లగచర్ల సంఘటన పై విచారణ కొనసాగుతుందని మీడియాతో చెప్పుకుంటూ వెళ్లిపోయారు. పూర్తి



విషయాలు మాట్లాడడానికి నిరాకరించారు.

## బొడ్మట్ పల్లిలో ఘోర రోడ్డు ప్రమాదం



**టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి):**

మండల పరిధిలోని బొడ్మట్ పల్లి నేషనల్ హైవే 161 రోడ్డు పై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో గ్రామానికి చెందిన భవాని సత్యమ్మ(35) పొలం పనులు ముగించుకుని తిరిగి వస్తూ రోడ్డు దాటుతున్న క్రమంలో అతి వేగంగా వస్తున్న గుర్తు తెలియని కారు ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలికి భర్త కొడుకు ఉన్నారు. ఈ సంఘటన స్థలానికి అల్లాదుర్గం సిఐ రేణుకా టేక్మాల్ ఎస్సై రాజేష్ చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## మసీదు స్థలం ఆరోపణలు ఖండిస్తున్నాం

**పాపన్నపేట,నవంబర్ 16(ప్రజాజ్యోతి):**

మండల పరిధిలోని మిన్ పూర్ గ్రామంలో మసీదు స్థలం ఎటువంటి ఆక్రమణకు గురికాలేదని ఆ గ్రామానికి చెందిన పలువురు ముస్లింలు అన్నారు. శనివారం వారు పాపన్నపేటలో మాట్లాడుతూ.. మసీదుకు ఉన్న స్థలంలోనే కొత్త నిర్మాణం చేపడుతున్నామని పేర్కొన్నారు. అందుకు పూర్తి ఆధారాలు ఉన్నాయని పేర్కొన్నారు. మసీదు స్థలాన్ని ఆక్రమించారు అని ఆరోపించడం పూర్తి అవాస్తవమని తెలిపారు. గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. వ్యాఖ్యలను ఖండిస్తున్నామని తెలిపారు.

## పొరపాట్లకు తావులేకుండా సమగ్ర సమాచారాన్ని నమోదు చేయాలి

**–జెడ్పి సీఈఓ ఎల్లయ్య**



**కొల్చారం ( ప్రజాజ్యోతి )**

సమగ్ర ఇంటింటి కుటుంబ కులగణన సర్వే నిర్వహణ అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని ప్రజలు సర్వే ప్రక్రియలో భాగస్వాములై తమ వివరాలను నమోదు చేసుకోవాలని జడ్పీ సీఈఓ ఎల్లయ్య సూచించారు. శనివారం నాడు కొల్చారం మండలం అప్పాజీ పల్లి గ్రామంలో జరుగుతున్న కుటుంబ సర్వేను సంబంధిత మండల అభివృద్ధి అధికారి తో కలిసి జడ్పీ సీఈవో ఎల్లయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్యూమరేటర్ లు నిర్వహిస్తోన్న సర్వే తీరును పరిశీలించి,ఈ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు ,ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సరైన విధంగా కుటుంబాల సమగ్ర సమాచారాన్ని నమోదు చేయాలని సూచించారు. ప్రతి రోజూ సర్వే నివేదికలను సమర్పించాలని, రిజిస్టర్ లను సక్రమంగా నిర్వహించాలన్నారు , కోడ్ ల వారీగా ప్రతి ఫార్మ్ ను క్షుణ్ణంగా, ఖచ్చితత్వంతో నమోదు చేయాలని సమాచారాన్ని గోప్యంగా ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణవేణి, ఎన్యూమ రేటర్ లు సాయికుమార్ , రాజశేఖర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చిలుకూరు బాలాజీ శివాలయం వద్ద ఘనంగా కార్తిక దీపోత్సవం

**-అర్చకులు సురేష్ పంతులు**



మొయినాబాద్ నవంబర్ 16 ( ప్రజా జ్యోతి)

మొయినాబాద్ మండల పరిధిలోని చిలుకూరు బాలాజీ దేవాలయంలోని శివాలయం ఆలయం వద్ద శుక్రవారం రోజున కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని రాత్రి కార్తిక దీపోత్సవాన్ని అర్చకులు సురేష్ పంతులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పూలతో అలంకరణ చేశారు భక్తులు దూరప్రాంతాల నుండి వేలాదిగా తరలివచ్చి చిలుకూరు బాలాజీ ఆలయంలో శివాలయంలో స్వామి సన్నిధానంలో దర్శనం చేసుకుని దీపాలు వెలిగించారు.

## అన్నదాతలు దళారులను నమ్మి మోసపోవద్దు

**- రాయపోల్ ఏపీఎం ఆస కిషన్**

రాయపోల్ నవంబర్ 16 ప్రజా జ్యోతి

అన్నదాతలు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాలలోనే ధాన్యం విక్రయిం చాలని రాయపోల్ ఐకేపీ ఏపీఎం ఆస కిషన్ అన్నారు. రాయపోల్ మండలంలోని అనాజీపూర్, మంతూర్ గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. అలాగే రాంసాగర్ - గ్రామంలో సమగ్ర కుటుంబ ఇంటిని సర్వేను పరిశీలిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వారు రైతులు పండిం చిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుం ది పేర్కొన్నారు. రైతులు దళారుల నమ్మి మోసపోకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ధాన్యంలో " నాణ్యత ప్రమాణాలు పాటించి, ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధరను పొందాలని సూచించారు. ఐకేపీ కేంద్రంలోని రైతులకు అవసరమైన కనీస వసతులను సమకూర్చు కోవాలని సీఏలకు సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ప్రజలందరూ పాల్గొని వారి యొక్క కుటుంబ వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. ఈ సర్వే ద్వారా ప్రభుత్వం రాష్ట్ర ప్రజల స్థితిగతులు ఆర్థిక సామాజిక రాజకీయ ఉపాధి అంశాల వంటి వివరాలను వాస్తవికంగా తెలుసుకోవడం కోసం నిర్వహిస్తున్నారు. కాబట్టి ప్రజలందరూ తప్పనిసరిగా సర్వేలో వారి పూర్తి వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీసీ, సిఏలు, రైతులు పాల్గొన్నారు.

# అన్లోడింగ్ చేసుకుంటే మిల్లర్ల పై కఠిన చర్యలు





**-సమర్థవంతంగా సమగ్ర సర్వే**

**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదక్ (ప్రజాజ్యోతి )16 నవంబర్ :

ధాన్యం త్వరగా అన్లోడింగ్ చేసుకోకుంటే మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హెచ్చరించారు . శనివారం నాడు జిల్లా లోని వెల్దుర్తి మండలంలో విస్తృతంగా పర్యటించి ప్యాక్స్ కొనుగోలు కేంద్రం, రైస్ మిల్స్, సమగ్ర కుటుంబ సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల దగ్గర నుండి ధాన్యం లారీల ద్వారా రవాణా చేసి మిల్లులకు వచ్చినప్పుడు మిల్లర్స్ త్వరితగతిన ధాన్యాన్ని అన్లోడ్ చేసుకోకుండా రైతులను ఇబ్బంది పెట్టడం సరికాదని హెచ్చరించారు . ఇకముందు ఇలాంటివి జరిగితే మిల్లర్స్ పై చర్యలు తప్పవన్నారు . మెదక్ జిల్లాలో ఇప్పటివరకు 60 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని, మిల్లర్స్ బ్యాంకు గ్యారంటీ ఇవ్వకపోవడం వల్ల కొనుగోలులో జాప్యం జరిగిందని ప్రస్తుతం జిల్లాలో 73 మిల్స్ అందుబాటులోకి వచ్చినవని కొనుగోలు వేగంగా జరుగుతుందని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు సకాలంలో పేమెంట్ జరిగే విధంగా చర్యలు చేపట్టామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్క నిరుపేద కి అందించాలనే లక్ష్యంతోనే సమగ్ర సర్వే కి శ్రీకారం చుట్టిందన్నారు జిల్లా వ్యాప్తంగా 02 లక్షల 20 వేల కుటుంబాలకు గాను 1600 మంది ఎన్యూమరేటర్స్,170 మంది సూపర్వైజర్, నియమించుకొని సర్వే ప్రక్రియను జిల్లాలో సమర్థవంతంగా కొనసాగిస్తున్నామని తెలిపారు. జిల్లాలో నిన్నటి వరకు 47 % సర్వే ప్రక్రియ పూర్తి చేశామని,ప్రజలందరూ ఎటువంటి సందేహాలకు గురికాకుండా, నిరభ్యంతరంగా కుటుంబ సర్వే వివరాలు అందించి ఎన్యుమరేటర్లకు సహకరించాలన్నారు. సర్వే ఫారంలో ప్రధాన ప్రశ్నలలో ఎలాంటి సమస్య ఎదురైన వెను వెంటనే ఎన్యూమరేటర్స్, సూపర్ వైజర్లు మరింత సమాచారం తెలుకోవడం కోసం ప్రణాళిక శాఖ నుండి అందించినటువంటి ఎన్యూమరేటర్స్ మార్గదర్శకాల పుస్తకంలో చూసుకోని ఎప్పటికప్పుడు సవరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి తహ సిల్దార్ కృష్ణ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టిపిటిఎఫ్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక





**-అధ్యక్షులు గా యాదగిరి, ప్రధాన కార్యదర్శి గా వెంకట్రామిరెడ్డి**

మెదక్ ( ప్రజాజ్యోతి )

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్( టిపిటిఎఫ్) మెదక్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి డి. శ్రీనివాస్ తెలిపారు.జిల్లా జనరల్ కౌన్సిల్ సమావేశాలు శనివారం మెదక్ పట్టణంలోని టిఎన్జీవో భవన్ లో సక్సెస్ ఫుల్ గా ముగిశాయి. అతిధులు గా విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు వై అశోక్ కుమార్,రాష్ట్ర మాజీ అధ్యక్షులు బి కొండల్ రెడ్డి రాష్ట్ర పూర్వ కార్యదర్శి ఆకుల రామ్ కిషన్ లు హాజరయ్యారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పి. వెంకట్రామిరెడ్డి నివేదికను ప్రవేశపెట్టగా, చర్చ ఆమోదం అనంతరం ఎన్నికల అధికారి రాష్ట్ర ఉపాధ్యక్షులు డి శ్రీనివాస్, పరిశీలకులు రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కర్ రెడ్డి నిర్వహణలో 2024 -26 రెండు సంవత్సరాల కొరకు మెదక్ జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు .మెదక్ జిల్లా అధ్యక్షులు గా కొంగోటి యాదగిరి, ప్రధాన కార్యదర్శి గా పీ.వెంకట్ రామ్ రెడ్డి ఉపాధ్యక్షులుగా యన్. విజయ్ కుమార్,ఎం. గోపాల్ బి.యాదగిరి,కె .శ్రీనివాస్ రెడ్డి,పి. భాగ్య లక్ష్మి,డి. విఠల్ రెడ్డి,డి. ప్రభాకర్,పి. లక్ష్మణ్ జిల్లా కార్యదర్శులుగా ఎస్.సాయిబాబా,వి.పద్మ,ఎం.డి.నసీరుద్దీన్,పి. రాజయ్య,ఎం సురేందర్, ఎల్.దేవి సింగ్,ఎల్ శ్రీనివాస్ జాదవ్,వి.ఉమామహేశ్వర రాజు రాష్ట్ర కౌన్సిలర్లుగా వి సంగయ్య,డి.హీరాలాల్,బి.రాజేంద్రప్రసాద్, సిహెచ్ సంగీత,ఎండి నజీరుద్దీన్, ఏ. రమేష్,పి.రజిత లను ఎన్నుకోగా మరిన్ని కమిటీలకు కన్వీనర్ లను, ఆయా కమిటీల్లో సభ్యులను ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి శ్రీనివాస్ తెలిపారు.నూతన కమిటీని రాష్ట్ర న్యాయకత్వం అభినందించిందన్నారు.

# కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు అమలులో విఫలం

**-సిపిఐ కార్యదర్శి రామకృష్ణ, కే చందు యాదవ్**

**శేరిలింగంపల్లి, నవంబర్16 (ప్రజాజ్యోతి):**

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కార్యాలయంలో.. కే చందు యాదవ్ అధ్యక్షతన. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శేర్లింగంపల్లి మండల కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా జంగయ్య మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ లో ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలమయ్యారని ఆయన అన్నారు. శేరిలింగంపల్లిలో ఇల్లు లేని నిరుపేదలు.రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కి 1200 మంది.కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో అప్లికేషన్లు చేసుకున్నారు.వారికి ఇండ్లు వచ్చేవరకు పోరాడుతామని ఆయన అన్నారు.నియోజకవర్గం లో ఉన్నటువంటి ప్రతి ఒక్కరికి సొంతింటి కలలను నెరవేర్చే వరకు భారత కమ్యూనిస్టు పార్టీ ఎప్పటికప్పుడు పోరాటాలూ చేస్తా ఉంటాం..రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ శేర్లింగంపల్లి నియోజకవర్గం. వచ్చే స్థానిక కార్పొరేటర్ ఎలక్షన్ లో. పది కార్పొరేటర్ స్థానాల్లో పోటీ




చేస్తామని అన్నారు.సిపిఐ నాయకులు సిద్ధంగా ఉండాలని చెప్పారు.స్థానిక కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ.. భారత కమ్యూనిస్టు పార్టీ. 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న. ఏకైక పార్టీ . భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి. సెలబ్రేషన్ జరుపుదామని అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కులకుపోరాట సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటస్వామి,కమిటీ సభ్యులు సిపిఐ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ బ్లాక్‌బర్డ్స్ డబుల్ ధమాకా

**-పోడియంపైకి అకిల్ అలీభాయ్, నీల్ జానీ**

**ముషీరాబాద్, నవంబర్ 16 (ప్రజా జ్యోతి) :**

ఇండియన్ రేసింగ్ ఫెస్టివల్(ఐఆర్ఎఫ్) ఫైనల్ రౌండ్ తొలి రోజు హైదరాబాద్ బ్లాక్‌బర్డ్స్ జట్టు డబుల్ పోడియం సాధించింది. శనివారం ఇక్కడ కరీ మోటార్ స్పీడ్‌వేపై జరిగిన ఫార్ములా 4 ఇండియన్ ఓపెన్, ఇండియన్ రేసింగ్ లీగ్(ఐఆర్ఎల్) ఫైనల్ తొలి రౌండ్ రేసుల్లో బ్లాక్‌బర్డ్స్ రేసర్లు అకిల్ అలీభాయ్, నీల్ జానీ తమ మెరుపు వేగంతో ఒకటి, రెండవ స్థానాల్లో నిలిచి ఆకట్టుకున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఫార్ములా4 ఇండియన్ ఓపెన్ రేసులో దక్షిణాఫ్రికాకు చెందిన అకిల్ అలీభాయ్ 26 నిమిషాల14.474 సెకన్లలో అందరికంటే ముందుగా రేసును పూర్తి చేసి ఈ సీజన్‌లో వరుసగా ఐదో విజయం సాధించాడని తెలిపారు. మొత్తంగా ఆరో రేసులో విజేతగా నిలిచి పాయింట్ల పట్టికలో తన అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్నాడని చెప్పారు. అతని సమీప ప్రత్యర్థి, భారత రేసర్ రుహాన్ అల్వా(శ్రాచి రార్ రాయల్



బెంగాల్ టైగర్స్) పోల్-పొజిషన్‌ను రేసును ప్రారంభించినా దాన్ని వృథా చేశాడని, 26 నిమిషాల 15.614 సెకన్లతో రెండో స్థానంతో రేసును పూర్తి చేశాడన్నారు. చెన్నై టర్బో రైడర్స్ జట్టుకు చెందిన కెనడా డ్రైవర్ హాడీ నోహ్ మిమాస్సీ(26:17.254సె) మూడో స్థానంలో నిలిచినట్లు చెప్పారు.

# అక్రమ నిర్మాణాలకు ప్రజా ప్రతినిధులు అధికారుల అభయహస్తం

**-నోటీసులతో చేతులు దులుపుకుంటున్న అధికారులు**

**- చర్యలు తీసుకోవాలంటూ సిపిఐ నాయకుల డిమాండ్**

**అబ్దుల్లాపూర్ మెట్టు నవంబర్ 16(ప్రజాజ్యోతి)**

ఎల్బీనగర్ నియోజకవర్గంలోని నగర శివారు ప్రాంతాలైన మన్సూరాబాద్,హయత్ నగర్,బి.యన్ రెడ్డి నగర్, నాగోల్,వనస్థలిపురం డివిజన్ ల పరిధిలో ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ ఎలాంటి అనుమతులు తీసుకోకుండా యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు చేపట్టి వ్యాపారాలు కొనసాగిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు మొద్దు నిద్ర వీడడం లేదని,నిరుపేదలు 100 గజాల స్థలంలో ఇంటి నిర్మాణాలు చేసుకుంటే జిహెచ్ఎంసి,టౌన్ ప్లానింగ్ అధికారులు,ప్రజా ప్రతినిధులు,గల్లీ లీడర్లు ఆగమేఘాలపై వాలి నిరుపేదలను ఇబ్బందులకు గురి చేస్తారని,అలాంటిది యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతుంటే అధికార యంత్రాంగం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు.రవీంద్రాచారి అధికారులను ప్రశ్నించారు. శనివారం సిపిఐ పార్టీ నాయకులు,శ్రేణులతో కలిసి ఆయన ఎల్బీనగర్ జోనల్ డిప్యూటీ కమిషనర్ ను సిపిఐ పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గం కార్యదర్శి సామిడి శేఖర్ రెడ్డి,సరూర్ నగర్ మండల కార్యదర్శి బాతరాజు నరసింహాతో కలసి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని జిహెచ్ఎంసి జోనల్ డిప్యూటీ కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా అందోజు రవీంద్ర చారి మాట్లాడుతూ పలు డివిజన్ లలో అక్రమ నిర్మాణాలు యదేచ్ఛగా కొనసాగుతున్నాయని, పలు కాలనీలకు పోయే ప్రధాన రహదారి వెంబడి సెట్ బ్యాక్ లేకుండా విచ్చలవిడిగా నిర్మాణాలు కొనసాగుతుండడంతో ఉదయం సాయంత్రం వేళల్లో ఆఫీసులకు స్కూళ్లకు కాలేజీలకు వెళ్లే సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు



ఎదుర్కొంటున్నారన్నారు. జిహెచ్ఎంసి నుండి అనుమతులు తీసుకోకుండా నిర్మాణాలు చేపట్టడంతో ప్రభుత్వ ఆదాయానికి లక్షల్లో గండి పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఒకవైపు ప్రజా ప్రతినిధులు తమ అనుచర గణాన్ని తయారు చేసుకుని ఎక్కడ అక్రమ నిర్మాణాలు జరిగితే అక్కడ ప్రత్యక్షమై మా వాటా మాకు ఇస్తే అంతా మేము చూసుకుంటాం అనే ధోరణిలో వసూళ్లకు పాల్పడుతున్నారని,అక్రమ నిర్మాణాలపై ఎవరైనా గట్టిగా నిలదీస్తే తూతూ మంత్రంగా నోటీసులు అందజేసి చేతులు దులుపుకుంటున్నారన్నారు. అక్రమ నిర్మాణదారులకు స్థానిక ప్రజా ప్రతినిధుల అండదండలు పుష్కలంగా ఉన్నాయని, వారి కనుసన్నల్లోనే అక్రమ నిర్మాణాలు యదేచ్ఛగా కొనసాగుతున్నాయని,ఈ క్రమంలోనే జిహెచ్ఎంసి,టౌన్ ప్లానింగ్ అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరించడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా అధికారులు మొద్దు నిద్ర వీడి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ అధికారులకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ మండల కార్యదర్శి శేషరాజుపల్లి శ్రీదేవి, సహాయ కార్యదర్శులు బోయపల్లి రాములు గౌడ్, సుధాకర్, అరుణ్ కుమార్ గౌడ్, మర్రి శోభన్, ఏఐటీయూసీ నాయకులు మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## వైన్స్ లో తాగుడు రోడ్లమీద పోసుడు బార్ల వలన దుర్గంధం

**-అధికారులు జర దేకో కొప్పుల నరసింహారెడ్డి**



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**

వీరభద్ర నగర్ కాలనీ ఎంట్రెన్స్ లో వైన్స్ లు బార్ల నిర్వాహకుల నిర్లక్ష్యంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని కాలనీవాసుల ఫిర్యాదు మేరకు జి హెచ్ ఎం సి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మన్సురాబాద్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి జిహెచ్ఎంసి శానిటేషన్ డిపార్ట్మెంట్ డి ఈ నీలిమ కలిసి వైన్స్ లోకి వెళ్లి పరిశీలించగా పూర్తిగా దుర్గంధ భరితమైన వాతావరణం కనిపించింది ఇలాంటి వాతావరణం లో అనేక రోగాలు వస్తాయని టాయిలెట్స్ లేక వైన్స్ బయట కాలనీ వీధుల్లో టాయిలెట్స్ చేస్తున్నారని కాలనీ రోడ్ల పైన మందు తాగుతుండడంతో వచ్చిపోయే మహిళలు భయభ్రాంతులకు గురవుతున్నారని ఇలాంటి వైన్స్ లపై జిహెచ్ఎంసి శానిటేషన్ డిపార్ట్మెంట్,ఎక్సైజ్ డిపార్ట్మెంట్, జిహెచ్ఎంసి ఫుడ్ డిపార్ట్మెంట్ వారు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వీరభద్ర నగర్ కాలనీ అధ్యక్షులు విజయేందర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, బండారి భాస్కర్, భరత్, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ జిహెచ్ఎంసి జవాన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## హయత్ నగర్ లో ఇద్దరు మహిళలు అదృశ్యం




**అబ్దుల్లాపూర్ మెట్టు నవంబర్ 16(ప్రజాజ్యోతి)**

పెళ్లయిన ఇద్దరు మహిళలు ఇంటి నుండి వెళ్లిపోయి తిరిగి రాని సంఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం మనసురాబాద్ కు చెందిన బంధాల వినయ్ కు మునగనూరు గ్రామానికి చెందిన మరికంటి సౌమ్యతో (19) నాలుగు నెలల క్రితం వివాహం జరిగింది.ఐదు రోజుల క్రితం తన ఆరోగ్యం బాగాలేదని సౌమ్య తల్లి వద్దకు రావడంతో ఆసుపత్రిలో చికిత్స అందించింది.శనివారం సౌమ్య తన అత్తగారింటికి వెళ్తున్నాను అని చెప్పి బయలుదేరి వెళ్లింది. చాలా సమయం గడిచిన తల్లి వద్దకు రాక అటు అత్తగారింటికి వెళ్లకపోవడంతో అనుమానం వచ్చిన సౌమ్య తల్లి నిర్మల హయత్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. మరో కేసులో హయత్ నగర్ టెలిఫోన్ కాలనీకి చెందిన మేడారం శ్రీనివాసచారి కి సౌమ్య శ్రీ తో 2023 సంవత్సరంలో వివాహం జరిగింది. గత ఆరు నెలల క్రితం భార్యాభర్తల మధ్య చిన్న గొడవలు తలెత్తడంతో పెద్దలు సర్ది చెప్పడంతో గొడవ సద్దుమణిగింది.శు క్రవారం సాయంత్రం సౌమ్య శ్రీ ఇంట్లో ఎవరికీ చెప్పకుండా వెళ్ళిపోయింది. కుటుంబ సభ్యులు బంధువుల ఇళ్లలో పరిసర ప్రాంతాల్లో స్నేహితుల వద్ద వెతికిన ఫలితం లేకుండా పోయింది.దీంతోభర్త మేడారం శ్రీనివాస్ చారి హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.పై రెండు కేసులు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్ తెలిపారు.

## కుల గణన సర్వే పరిశీలన కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్



ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేను ఎల్బీనగర్ జోనల్ కమిషనర్, హేమంత్ కేశవ్ పాటిల్, ఐఏఎస్ హయత్ నగర్ సర్కిల్ పరిధిలోని నాగోల్ డివిజన్లోని సాయి నగర్ కాలనీలో సర్వే జరుగుతున్న తీరును పరిశీలించడం జరిగింది మరియు జరుగుతున్న సర్వే తీరుపై సంతృప్తి వ్యక్తం చేస్తూ ప్రశంసించడం జరిగింది ఈ కార్యక్రమంలో హయత్ నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్, డాక్టర్ తిప్పర్తి యాదయ్య, డిప్యూటీ ప్రాజెక్ట్ ఆఫీసర్ పి బలరాం, ఎం విక్రమ్ సూపర్ ఇంటర్నెట్ మరియు వార్డ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నాగోల్ డివిజన్, మమ్మద్ జాహిద్, టాకింగ్ ఇన్స్పెక్టర్ మరియు సూపర్వైజరీ ఆఫీసర్ మరియు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## తెలుగులో కరదీపిక రూపొందించడం అభినందనీయం



నాగర్ కర్నూల్,నవంబర్ 16 (ప్రజా జ్యోతి)

తెలుగులో ప్రజారోగ్య కరదీపిక రూపొందించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ అన్నారు. శనివారం కలెక్టర్ ఛాంబర్ లో ప్రజారోగ్యం కుటుంబ సంక్షేమం అనే కరదీపికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజారోగ్యం కుటుంబ సంక్షేమం కార్యక్రమాలపై తెలుగులో కరదీపిక రూపొందించడం అభినందనీయమని,ప్రాథమిక ఆరోగ్య స్థాయిలో పనిచేస్తున్న వైద్య మరియు ఆరోగ్య సిబ్బందికి ముఖ్యంగా వైద్యాధికారులకు, పర్యవేక్షణ సిబ్బందికి, ఏ ఎన్ ఎం లకు, ఆశా కార్యకర్తలకు కరదీపికలోని ప్రతి అంశం ఉపయోగపడుతుందని, రోజువారి విధులు నిర్వహణలో అత్యుత్తమ సేవలు అందించుటకు వారి సందేహాలను వెంటనే నివృత్తి పరుచుటకు ఎంతో గాను ఉపయోగ పడుతుందని దీనిలోని అంశాలు క్షేత్రస్థాయిలో వెళ్లే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి స్వరాజ్యలక్ష్మి, డిపిఓ రేణమ్మ,ఏవో చారి, శ్రీను, జగన్, పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

-తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్

మర్కూక్ నవంబర్ 16(ప్రజాజ్యోతి )

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామానికి చెందిన నరిగే సత్తయ్య అనారోగ్యంతో మరణించడం జరిగింది.విషయం తెలుసుకున్న తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్ శనివారం రోజు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయం అందజేశారు. వారితో పాటు రాము, బాలస్వామి, మల్లేష్, జాంగిర్, జన్నయ్య తదితరులు ఉన్నారు.

## ఆరు గ్యారెంటీల పై తప్పుడు ఆరోపణలు చేసే నైతిక హక్కు భాజపాకు లేదు





- గ్యారంటీల అమలుపై చర్చకు సిద్ధమన్న రేవంత్ రెడ్డి
- తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో ప్రముఖ పాత్ర వహించిన మాణిక్ రావు ఠాక్రే
- ఠాక్రే గెలుపుతో మహారాష్ట్రకు మంచి భవిష్యత్తు

వనపర్తి, నవంబరు 16 (ప్రజా జ్యోతి):

ప్రజల మధ్యన మత విద్వేషాలు రెచ్చగొడుతూ ఒంటెత్తు పోకడలు పోయే భారతీయ జనతా పార్టీకి కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలపై మాట్లాడే నైతిక హక్కు లేదని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి విమర్శించారు. ఎమ్మెల్యే ఎన్నికల్లో భాగంగా మహారాష్ట్ర రాష్ట్రం యావత్మాల్ జిల్లా దిగ్రాస్ నియోజకవర్గం నేర్ పట్టణంలో శనివారం ఏర్పాటు చేసిన ఎన్నికల బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజల స్థితిగతులను పట్టించుకోకుండా మత విద్వేషాలను రెచ్చగొట్టే భారతీయ జనతా పార్టీకి ఆరు గ్యారంటీలపై మాట్లాడే హక్కు లేదని తెలంగాణలో పూర్తిస్థాయిలో అమలైన గ్యారెంటీలపై తాము ఎప్పుడైనా చర్చకు సిద్ధమని ముఖ్యమంత్రి సవాలు విసిరారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల్లో ప్రముఖ పాత్ర పోషించి ప్రభుత్వ ఏర్పాటుకు పూర్తిస్థాయిలో కృషిచేసిన మాణిక్ రావ్ ఠాక్రేని గెలిపించుకుంటే మహారాష్ట్ర ప్రజలకు మంచి జరుగుతుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ గెలుపుతో జాతీయస్థాయిలో ఠాక్రేకి మంచి పొజిషన్ వస్తుందని ఆయన తెలిపారు. మహారాష్ట్ర ఎన్నికల నేపథ్యంలో ఇన్చార్జిలుగా నియమింపబడ్డ ఎమ్మెల్యేల పనితీరు ప్రశంసనీయమని ముఖ్యమంత్రి కొనియాడారు. ఈ కార్యక్రమంలో యావత్మాల్ ఎంపీ సంజయ్ దేశ్ముఖ్, శివసేన పార్టీ నాయకులు పవన్ జస్వల్, నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వి హనుమంతరావు, రాములు నాయక్, అచ్చంపేట ఎమ్మెల్యే డా చిక్కుడు వంశీకృష్ణ, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపార నైపుణ్య అభివృద్ధిలో సహకార సంఘాలదే కీలక పాత్ర

-కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి, నవంబర్ 16 ( ప్రజా జ్యోతి ) :



వ్యాపార నైపుణ్య అభివృద్ధిలో సహకార సంఘాలదే కీలక పాత్ర అని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.శనివారం కల్వకుర్తి పట్టణంలోని పిఎసిఎస్ కార్యాలయంలో నిర్వహిస్తున్న 71వ అఖిల భారత సహకార సంఘం వారోత్సవాల సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ జనార్దన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటగా రైతులకు సహకార సంఘం వారోత్సవాల శుభాకాంక్షలు తెలిపారు.సహకార బ్యాంకు రైతులు,డైరెక్టర్ల సహకారంతో అభివృద్ధి పథంలో పయనిస్తుందని అన్నారు. సహకార సంఘాలు రైతులకు బ్యాంకు అధికారులకు నైపుణ్య అభివృద్ధికి సంబంధించిన అంశాలలో శిక్షణ నిస్తుందని సూచించారు. సహకార బ్యాంక్ అభివృద్ధికి ప్రభుత్వపరంగా తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల వారికి సహకార సంఘాల ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు.సహకార సంఘాల ద్వారా రైతులకు పంట రుణాలతో పాటు అన్ని రకాలుగా మేలు చేకూరుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం,పిఎసిఎస్ వైస్ చైర్మన్ శ్యాంసుందర్, రంగాపూర్ పిఎసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి,డైరెక్టర్లు దేశం పుల్లారెడ్డి,రాము, ఫరీద్, సహకార సంఘాల అధికారులు అన్నపూర్ణ, ప్రమీల,పిఎసిఎస్ డైరెక్టర్లు,మున్సిపల్ కౌన్సిలర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజ అభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర కీలకం

-ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి, నవంబర్ 16 ( ప్రజా జ్యోతి ) :



సమాజ అభివృద్ధిలో జర్నలిస్టు పాత్ర కీలకమని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జాతీయ జర్నలిస్టు డే సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పత్రిక విలేకరులతో కలిసి కేక్ కట్ చేసి జర్నలిస్టులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర కీలకమన్నారు. ప్రతినిత్యం వార్త సేకరణలో జర్నలిస్టులు అనేక వ్యయ ప్రయాసలకు గురై తన వార్తల ద్వారా ప్రజలను చైతన్యవంతం చేయడం జరుగుతుందన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి వారు చేస్తున్న కృషి ఎనలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు శ్రీధర్, కృష్ణయ్య, కస్తూరి శ్రీను, రామచందర్, శ్రీనువాసులు, బాలయ్య, రాజన్న, ఫయాజ్, భాస్కర్, హాజీ, అశోక్, శంకర్ సమ్మద్, శేఖర్, జహీర్, బాల్ జంగయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# భయం గుప్పిట్లో ఫార్మా బాధిత కుటుంబాలు



-పహారా కాస్తున్న పోలీసులు

-నిందితులను పట్టుకోవడంలో పోలీసుల గాలింపులు

-కొనసాగుతున్న అరెస్టుల పర్వం

కొడంగల్ నవంబర్ 16 ప్రజా జ్యోతి న్యూస్:

కొడంగల్ నియోజకవర్గం లగచర్ల లో ప్రభుత్వ అధికారులపై అక్కడి రైతులు తిరగబడిన దాడిఘటన వారం రోజులు గడిచింది. దాడి జరిగిన మరుక్షణం నుంచి దాడికి పాల్పడిన నిందితులను పట్టుకోవడంలో పోలీసులు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టి మరుసటిరోజు 16మంది, మరోరోజు మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి తోపాటు మరో ఐదుగురు,పై కేసులు నమోదు చేసి జైలుకు తరలించిన విషయం అందరికీ తెలిసిందే. అక్కడితో పోలీసుల గాలింపులు ఆగలేదు.ఆరోజు దాడి జరిగిన వీడియోలు, ఫోటోలు ఆధారంగా, సెల్ ఫోన్ కాలింగ్ డేటా ఆధారంగా మరింత మంది నిందితులను పట్టుకోవడంలో పోలీసులు నిమగ్నమయ్యారు. శుక్రవారం కొంతమందిని ,శనివారం కొంతమందిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం తెలుస్తుంది.వారిని ఇంకా కోర్టుకు హాజరుపరచలేదనీ, పోలీసుల ఆధీనంలో ఉన్నట్లు,విచారణ జరుపుతున్నట్లు పోలీసులు చెబుతున్నారు. మరింత మందిని వెతికిపట్టుకునే క్రమంలో పోలీసులు తమ పనులను తాము చేసుకుంటున్నారు.



భయం భయంగా తాండవాసులు

లగచర్ల సమీపంలో రోటిబండా తాండ, పులిచర్ల తాండలో తాండవాసులంతా భయంతో ఉంటున్నారు. ఇప్పటికే పలువురిని అరెస్టు చేసిన క్రమంలో దొరికిన వారిని దొరికినట్లు గా పోలీసులు పట్టుకుని వెళ్తున్న కారణంగా ఏక్షణంలో ఎవరిని తీసుకెళ్తారోననీ భయమవుతున్నట్లు తాండ వాసులు చెబుతున్నారు. తాండలలో చాలా ఇండ్లకు తాళాలు వేసిన పరిస్థితి దాపురించింది.ఏండ్ల నాటినుంచి భూమి ని నమ్ముకుని బతుకుతున్నామనీ, ఏనాడూ కూడా ప్రభుత్వాలు అందించే సహాయకారానికీ ఆశపడలేదనీ,తమ జీవితంలో భూమి ప్రధానమైనదనీ,భూములు ప్రభుత్వానికి అందించి ఎక్కడకు పోవాలని తాండలో ఉన్న కొంతమంది మహిళలు అంటున్నారు. ప్రభుత్వం నుంచి తమకు ఎలాంటి సంక్షేమ ఫలాలు అందకున్న ఫరవాలేదు కానీ భూములు ఇవ్వబోమనీ మొండిగా అంటున్నారు.

పహారా కాస్తున్న పోలీసులు

నిందితులను వేటాడి పట్టుకునే పనిలో భాగంగా పోలీసు బలగాలు పహారా కాస్తున్నారు. తుంకిమెట్ల-కోస్గి నుండి లగచర్ల వెళ్ళే దారిలో, దుద్యాల నుండి లగచర్ల వెళ్ళే దారిలో పోలీసులు కాపలా కాస్తు గ్రామానికి చెందిన వారిని తప్ప కొత్త వ్యక్తులెవరిని గ్రామాల్లో కి వెళ్ళనివ్వడం లేదు.సిపిఎం నాయకులు, ప్రజాసంఘాల నాయకులు భాదిత కుటుంబ సభ్యులను పరామర్శించడానికి వెళ్ళితే లగచర్ల గేటు దగ్గర పోలీసులు అడ్డుకుని వెనక్కి పంపారు.

---

## వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- పిఏసిఎస్ చైర్మన్ కనకమొగులయ్య
- డిసిసి ఉపాధ్యక్షుడు భీమ్ రెడ్డి

కుల్కచర్ల నవంబర్ 16 ప్రజా జ్యోతి

గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిఏసిఎస్ చైర్మన్ కనకమొగులయ్య డిసిసి ఉపాధ్యక్షుడు బొలుసుని భీమ్ రెడ్డి అన్నారు. శనివారం వికారాబాద్ జిల్లా కుంకచర్ల మండల పరిధిలోని ముజాహిద్పూర్ గ్రామంలో పిఏసిఎస్ ద్వారా ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వమే రైతుల మద్దతు దరకు కొనుగోలు చేస్తుందని వారు తెలిపారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చేటప్పుడు తేమశాతాన్ని గమనించాలని బాగా ఆరబెట్టిన ధాన్యాన్ని మాత్రమే తీసుకురావాలని వారు తెలిపారు. రైతుల సౌకర్యార్థం దాదాపుగా ప్రతి ఊరిలోనూ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు



చేస్తుందని రైతులు దూరప్రాంతాలకు తీసుకురాకుండా వెసులుబాటు కల్పించిందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కుల్కచర్ల మండల అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు, గ్రామ అధ్యక్షుడు భీమయ్య, షఫీ, పిఏసిఎస్ సీఈవో బక్కారెడ్డి, స్థానిక డైరెక్టర్లు రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు. ఫోటో రైట్ అప్.... వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు.

---

## గన్ను కన్న పెన్ను గొప్పదని తెలిపే అవాల అద్భుత చిత్రం

-విలేకరులకు అంకితం ఇచ్చిన: రామకోటి రామరాజు

రాయపోల్ నవంబర్ 16 ప్రజా జ్యోతి

జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా గన్ను కన్న పెన్ను గొప్పదని అరచేతిలో కలం, మైకు పట్టుకునే చిత్రాన్ని అవాలతో అద్భుతంగా చిత్రించి నిప్పులాంటి నిజాన్ని ప్రపంచానికి తెలియజేసే విలేకరులందరికి ఈ చిత్రం అంకితం ఇచ్చానన్నారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో ఆర్థిక, రాజకీయ, సామాజిక తదితర అన్ని వర్గాల అంశాలను నిష్పక్షపాతంగా సమన్వయం చేస్తూ మంచి, చెడులను ఎత్తి చూపి ఏ స్వార్థం లేకుండా సమాజ శ్రేయస్సు కోరుకునే వారే పాత్రికేయులన్నారు. నిజాన్ని నిర్భయంగా నిశ్వార్థంగా తమ గళంతో తమ కలంతో ప్రపంచానికి వినిపిస్తూ ప్రజలను చైతన్య పరుస్తూన్న మహా నీయులు పాత్రికేయులన్నారు.




---

## సమగ్ర కుటుంబ సర్వేకు సహకరించాలి

-దన్నోజు అరవింద్ చారి



నాగర్ కర్నూల్ (టౌన్),నవంబర్ 16(ప్రజా జ్యోతి)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే కు ప్రజలందరూ సహకరించాలని బిసి పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షుడు దన్నోజు ఆరంభింది చారి అన్నారు. శనివారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షుడు కాళ్ల నిరంజన్ గృహంలో సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా అన్యుమరేటర్ సేకరించే వివరాలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా దన్నోజు అరవింద్ మాట్లాడుతూ ప్రజలందరూ సర్వే కు కావలసిన వివరాలు ఇచ్చి సహకరించాలని,ఈ వివరాలు తెలియజేయడం వలన ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తించవు అనే అపోహ వదిలేయాయని సమగ్ర కుల గణన వలన విద్య, వైద్య, ఆర్థిక, రాజకీయ సామాజిక వంటి రంగాలలో రాజకీయంగా రావలసిన ఫలాలు అందరికీ సమానంగా వచ్చే విధంగా సమగ్ర కుల గణన దోహదపడుతుందని అన్నారు.ఎన్నికల ముందు కామారెడ్డి సభలో రాహుల్ గాంధీ బీసీ కుల గణన చేపడుతామని ఇచ్చిన హామీ ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

## మెడికల్ కళాశాల విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణి



నాగర్ కర్నూల్ (టౌన్),నవంబర్ 16 (ప్రజా జ్యోతి)

నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాలలో నూతన ఎంబిబిఎస్ చదువుతున్న విద్యార్థులకు శనివారం సీనియర్ విద్యార్థులు మెడికల్ కళాశాల ప్రిన్స్ పల్ డాక్టర్ రమాదేవి చేతులమీదుగా స్టడీ మెటీరియల్స్ ను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సీనియర్ విద్యార్థులు మాట్లాడుతూ గుడ్ విల్ ఫౌండేషన్ తరపున సీనియర్ ఎంబిబిఎస్ విద్యార్థుల సహాయం మెడికల్ కళాశాల విద్యార్థులకు ఎప్పటికీ ఉంటుందని, ఎంబీబీఎస్ చదువుతున్న పేద విద్యార్థులను గుర్తించి ప్రతి ఏటా సహాయం అందిస్తామని వారన్నారు.

## పాము కాటుతో విద్యార్థి మృతి

జహీరాబాద్, నవంబర్ 16( ప్రజా జ్యోతి న్యూస్ )

నియోజకవర్గంలోని ఝరాసంగం మండల పరిధిలో ని మాచునూర్ గ్రామానికి చెందిన ధనసిరి బాబు మీనా దంపతుల కుమారుడు భాను ప్రసాద్ (12) 5వ తరగతి చదువు తున్నాడు శుక్రవారం రోజున స్కూల్ కి సెలవు ఉండంతో పొలం దగ్గర వెళ్ళాడు పొలం వద్ద పాము కాటుకు గురై చికిత్స పొందుతూ జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించాడు. దింతో ఆ కుటుంబంలో గ్రామస్తులు మహిళలు విషాదఛాయలు నిండుకున్నాయి.

# డీజేలకు అనుమతి లేదు కోహెడ ఎస్ఐ అభిలాష్

**-ముగ్గురిపై కేసు నమోదు**

**కోహెడ నవంబర్ 16( ప్రజా జ్యోతి)**

దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా.. డీజేలకు ఎలాంటి అనుమతులు లేవని, డీజేలపై కేసులు నమోదు చేస్తామని కోహెడ ఎస్.ఐ పి అభిలాష్ తెలిపారు. ఈ నేపథ్యంలో అధికారుల ఆదేశాలను బేఖాతరు చేసినందుకు శనిగరం గ్రామానికి చెందిన మౌటం రమేష్ తండ్రి లక్ష్మయ్య, జడ్గల రాజు తండ్రి కనకయ్య, సముద్రాల గ్రామానికి చెందిన మౌటం అనిల్ తండ్రి రాజయ్య అనే ముగ్గురిపై U/sec 294 BNS కేసు నమోదు చేశారు. పెద్ద శబ్దాలు చేస్తూ, ప్రజల శాంతి భద్రతలకు, మానసిక ఆరోగ్యానికి భంగం కలిగించడం., కోహెడ మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ ఆదేశాలను ఉల్లంఘించినందుకు పై ముగ్గురిని బంధించి కోహెడ మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచి ఒక్కొక్కరికి రూ.6,000/- జరిమానా విధించారు.

# కార్తీకమాసం శనివారం చాకరిమెట్లలో భక్తుల ప్రత్యేక పూజలు

**- శ్రీ సత్యనారాయణ వ్రతం ఆచరించిన భక్తులు**






**శివ్వంపేట ప్రజాజ్యోతి నవంబర్ 16**

కార్తీకమాసం శనివారం చాకరిమెట్లలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు, శివ్వంపేట మండలం చిన్న గొట్టిముక్కుల శివారులో గల అభయారణ్యంలో స్వయంభుగా వెలిసిన శ్రీ సహకార ఆంజనేయస్వామి దేవాలయంలో కార్తీకమాసం పురస్కరించుకొని శనివారం నాడు భక్తులు భారీ ఎత్తున స్వామివారిని దర్శించుకున్నారు, ఆలయ ఫౌండర్ చైర్మన్ శ్రీ ఆంజనేయ శర్మ స్వామివారికి చంద్రం, అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం భక్తులు శ్రీ సత్యనారాయణ స్వామి వారి వ్రతం ఆచరించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు, కార్తీకమాసం శనివారం కావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో సందడిగా కనిపించింది, ప్రభు, ప్రభాకర్ చారి, ఆలయ సిబ్బంది వచ్చిన భక్తులకు తగు ఏర్పాట్లు చేశారు.

# నాందేడ్ ఎన్నికల ప్రచారంలో మోహినొద్దీన్



**-కాంగ్రెస్ గెలుపే లక్ష్యం**

**- రాష్ట్ర పీసీసీ నాయకులు మోహినొద్దీన్**

**మెదక్ కొల్చారం (ప్రజాజ్యోతి)**

జాతీయ కాంగ్రెస్ పార్టీ మహారాష్ట్ర ఎన్నికల ను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నేపథ్యంలో శనివారం నాడు నాందేడ్ లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పీసీసీ రాష్ట్ర నాయకులు మోహినొద్దీన్ పాల్గొన్నారు. తెలంగాణ నుండి ప్రచారానికి వెళ్లిన జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ నేతృత్వంలో ఎసిసి కార్యదర్శి షబ్బీర్ అలీ, రాష్ట్ర మాజీ పీసీసీ నాయకులు మొహినొద్దీన్ ఇమ్రాన్ ఖాన్ తో కలిసి ముమ్మర ప్రచారం నిర్వహించారు . నాందేడ్ లో ఈ నెల 20 న అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ సౌత్ కానిస్టేన్సీ అభ్యర్థి మోహన్ అంబాడే తరపున ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మొహియుద్దీన్ పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి పేద ప్రజలకు దోహదపడే విదంగా పార్టీ కృషి చేస్తుందని పేర్కొన్నారు. పార్టీ పక్షాన ఎన్నికల మేనిఫెస్టో ను వివరిస్తు ప్రజల నాడిని పసిగడుతూ వెను వెంటనే సమాచారం ను అభ్యర్థి కి చేరవేస్తున్నట్టు తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏఐసిసి కార్యదర్శి షబ్బీర్ అలీ, జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కార్ తో అలాగే భూత్ కమిటీ అధ్యక్షుల సమావేశములో నాందేడ్ ఎంపీ అభ్యర్థి రవీంద్ర వసంతరావు చౌవన్ తొ కలిసి రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మొహియుద్దీన్ ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఇటీవలే గత రెండు రోజుల క్రితం రాహుల్ గాంధీ రాకతో ప్రజలలో అనూహ్య స్పందన కనిపిస్తుందన్నారు.దింతో అభ్యర్థుల గెలుపు కాయమని అయన దిమా వ్యక్తం చేశారు.



# ఘట్కేసర్ లో టీజీఎస్ఆర్టిసి లాజిస్టిక్స్ సేవలు

**-ప్రారంభించిన చైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్**

**ఘట్కేసర్, నవంబర్ 16 (ప్రజా జ్యోతి) :**

మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలో జాతీయ రహదారి బస్ స్టాప్ ఆవరణలో ఏర్పాటు చేసిన టీజీఎస్ఆర్టిసి లాజిస్టిక్స్ సేవలను మున్సిపల్ చైర్మెన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ టీజీఎస్ఆర్టిసి మున్సిపాలిటీ పట్టణ, చుట్టూ ప్రక్కన గ్రామాల ప్రజలకు తమ సేవలను మరింతగా అందించేందుకు ఈ పార్శిల్ సేవలను ప్రారంభించినట్లు ఆమె తెలిపారు. రాబోయే రోజులలో ఇంటి నుంచి ఇంటి వరకు సేవలను అందించేలా లాజిస్టిక్స్ విభాగాన్ని అభివృద్ధి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చెంగిచెర్ల డిపో మేనేజర్ కె.కవిత,




కౌన్సిలర్లు బండారు ఆంజనేయులు గౌడ్, నాయకులు పల్లె విజయ్ గౌడ్, కార్గో నిర్వాహకులు ఆంజనేయులు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ బోర్డ్ వ్యథ తీర్చెన్... ప్రజల మనసులు మరోమారు గెలిచెన్

**-వక్ఫ్ బోర్డు సమస్య పరిష్కరించినందుకు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ధన్యవాదాలు తెలిపిన పద్మానగర్ ఫేజ్ - 2 వాసులు**

**కుత్బుల్లాపూర్ నవంబర్ 16(ప్రజా జ్యోతి)**



పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 131 - కుత్బుల్లాపూర్ డివిజన్ పద్మా నగర్ ఫేజ్ -1, పద్మా నగర్ ఫేజ్ -2 సంక్షేమ సంఘం సభ్యులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మర్యాదపూర్వకంగా కలిసి వక్ఫ్ బోర్డు సమస్యతో నిలిచిపోయిన రిజిస్ట్రేషన్ల ప్రక్రియను పునరుద్ధరించేలా సమస్యను పరిష్కరించి నందుకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సంధర్బంగా పద్మనగర్ ఫేజ్ -1, ఫేజ్ -2 వాసులు మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ లోని 55 కాలనీలలో, 171 సర్వే నెంబర్లలో గత కొన్ని రోజులుగా వక్ఫ్ బోర్డు పేరుతో రిజిస్ట్రేషన్ ప్రక్రియను నిలిపివేశారు. ఈ కాలనీలలోని దాదాపు 90 శాతం మంది ప్రజలు అప్పులు చేసి, లోన్లు తీసుకొని పిల్లల బంగారు భవిష్యత్తు కోసం ప్లాట్లు కొని పెట్టుకుంటే వక్ఫ్ బోర్డు పేరుతో ప్రజలను వ్యధకు గురిచేస్తున్న విషయాన్ని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ దృష్టికి తీసుకురాగా ఇప్పటికే పలుమార్లు ఆర్డీవో, కలెక్టర్, డిఆర్, డిఐజి, ఐజీ వంటి ఉన్నతాధికారులను కలిసి సమస్య పరిష్కారమే ధ్యేయంగా ఎమ్మెల్యే ప్రజల పక్షాన పోరాడి సమస్యను పరిష్కరించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. అనంతరం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ నాకు మద్దతుగా నిలిచి నన్ను భారీ మెజార్టీతో గెలిపించిన కుత్బుల్లాపూర్ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పద్మా నగర్ ఫేజ్ -1 అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, పద్మా నగర్ ఫేజ్ -2 అధ్యక్షులు సత్తిరెడ్డి, సంక్షేమ సంఘాల సభ్యులు పప్పిరెడ్డి సురేందర్ రెడ్డి, సతీష్ రెడ్డి, సతీష్, అప్పారావు, మురళీ, బ్రహ్మానందం, దేవేందర్ రెడ్డి, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.